

జనవరి 2025
చైతన్యం
సంకల్ప బలం
సామాజిక విలువల మాసపత్రిక
రు. 20/-
ప్రయాగరాజ్
మహాకుంభమేళ
ప్రారంభం


మన్ మోహన్ సింగ్
1932-2024




వ్యవస్థాపక సంపాదకురాలు

**తీగవరపు శాంతి**



# చైతన్యం

సంకల్ప బలం

సామాజిక విలువల మాస పత్రిక

జనవరి 2025

సంపుటి -14 సంచిక - 4


## ఈ సంచికలో....


| | |
|---|---|
| సంపాదకీయం | 4 |
| వార్తా విశేషాలు | 8 |
| బ్రహ్మ ఖండం | 34 |
| జ్యోతిర్లింగ యాత్ర | 37 |
| తల్లీ బిడ్డ | 43 |
| కలియుగ ప్రత్యక్ష దైవం | 44 |
| తెలుగు సాహిత్య చరిత్ర | 45 |
| గళ్ళ నుడికట్టు | 49 |



రచనలలోని అభిప్రాయాలు రచయితలవి మాత్రమే. పత్రిక యాజమాన్యానికి ఎటువంటి సంబంధమూ లేదు.

పాఠక దేవుళ్ళకు రిపబ్లిక్ డే శుభాకాంక్షలు

76వ గణతంత్ర దినోత్సవానికి మన దేశానికి ఇండోనేషియా నుండి ప్రెజ్ సబిఎన్టో ( prez subianto) చీఫ్ గా ఆహ్వానించబడుతున్నారని మన భారత దేశ విదేశాంగ మంత్రి అధికార ప్రకటన ఇచ్చారు.

దావోస్ లో పర్యటిస్తున్న ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి

ప్రపంచ ఆర్థిక వేదిక శిఖరాగ్ర సదస్సులో భాగంగా దావోస్ లో పర్యటిస్తున్న ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి బృందం అక్కడ తెలంగాణ పెవిలియన్ ను ప్రారంభించింది. ఈ సందర్భంగా కేంద్ర మంత్రులు చిరాగ్ పాశ్వాన్, జయంత్ చౌదరీలతో రేవంత్ బృందం సమావేశమై రాష్ట్రానికి చెందిన పలు ప్రాజెక్టులపై కేంద్ర మంత్రులతో చర్చించింది. మరోవైపు సీఎం రేవంత్ రెడ్డి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు దావోస్ లో పలు అంతర్జాతీయ సీఈవో లతో భేటీ కానున్నారు.

మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి సీజ్ ----కిడ్నీ రాకెట్ వ్యవహారం కలకలం

సరూర్ నగర్ డివిజన్ లోని అలకనంద మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిలో కిడ్నీ రాకెట్ వ్యవహారం కలకలం రేపింది. కిడ్నీ మార్పిడి శాస్త్ర చికిత్సలు జరుగుతున్నాయన్న సమాచారంతో మంగళవారం సాయంత్రం ఎల్బీనగర్ ఏసీపీ కృష్ణయ్య, డీఎంహెచ్ ఓ వెంకటేశ్వర్లు, సిబ్బందితో కలిసి తనిఖీలు నిర్వహించారు. ఇతర రాష్ట్రాలకు చెందిన అమాయకులకు డబ్బులు ఆశ చూపి, ఇతర ప్రాంతాల నుంచి డబ్బులు తీసుకువచ్చి కిడ్నీ మార్పిడి ద్వారా డబ్బులు దండుకుంటున్నారు. ఈ విషయం బయటకి వెలుగు చూడడంతో వైద్యారోగ్య శాఖ అధికారులు ఆసుపత్రికి చేరుకొని పోలీసుల సహకారంతో తనిఖీలు చేపట్టారు. తమిళనాడుకు చెందిన ఇద్దరు మహిళలు కిడ్నీలు ఇవ్వగా, వాటిని కర్ణాటకకు చెందిన ఇద్దరు రోగులకు అమర్చినట్లు దర్యాప్తులో తేలింది. ఆరు నెలల క్రితమే ఈ అలకనంద ఆసుపత్రి ప్రారంభమై, ఇద్దరు వైద్యులతో చిన్న చిన్న శస్త్ర చికిత్సలకు మాత్రమే అనుమతి ఉన్నట్లు పోలీసులు తెలియజేస్తున్నారు. ఇటీవలే వారికి కిడ్నీ మార్పిడి జరగడంతో, ముందు జాగ్రత్త చర్యగా రోగులు అనారోగ్యానికి గురి కాకుండా వారిని వెంటనే గాంధీ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిని సీజ్ చేసినట్లుగా జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి వెంకటేశ్వర్లు తెలిపారు. ఆసుపత్రి ఎండీ సుమంత్ చారి, ఆసుపత్రి సిబ్బందిని అరెస్టు చేసినట్లు సరూర్ నగర్ పోలీసులు తెలిపారు.

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ, వార్డు సభలు

ప్రభుత్వ పథకాలకు లబ్ధిదారుల ఎంపిక కోసం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ వార్డు సభలు కొనసాగుతున్నాయి. 4 పథకాలకు దరఖాస్తుల స్వీకరణ, లబ్ధిదారుల ఎంపికను చేపడుతున్నారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల పథకాలకు దరఖాస్తులు స్వీకరించి, గ్రామసభల్లోనే లబ్దిదారులను ఎంపిక చేయనున్నారు. గ్రామ సభల్లో ప్రభుత్వ సంకల్పం, పథకాల వివరాలను ప్రజలకు తెలియ జేసి, అభిప్రాయాలను సేకరించనున్నారు. ఈ నెల 24 వరకు ఇవి కొనసాగనున్నాయి.

రాష్ట్రంలో పెట్టుబడి పెట్టేందుకు ముందుకొచ్చిన యూనిలివర్ కంపెనీ

స్విజ్జర్లాండ్ లోని దావోస్ లో 'ఇండస్ట్రీస్ ఇన్ ఇంటెలిజెంట్ ఏజ్ థీమ్' తో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సులో తెలంగాణ రైజింగ్ నినాదంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బృందం వరుస భేటీలు, చర్చలు జరుపుతోంది. ప్రముఖ బహుళజాతి సంస్థ యూనిలివర్ కంపెనీ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చింది. ఆ కంపెనీ సీఈవో హీన్ ఘూమేకర్, చీఫ్ సప్లై చెయిన్ ఆఫీసర్ ఉయిజెన్ తో సీఎం రేవంత్ రెడ్డి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు సమావేశమయ్యారు. కామారెడ్డి జిల్లాలో పామాయిల్ తయారీ యూనిట్ ఏర్పాటుకు యూనిలివర్ సంస్థ అంగీకరించింది. రాష్ట్రం

బాటిల్ క్యాప్ ల తయారీ యూనిట్ ను నెలకొల్పేందుకు సంసిద్ధత వ్యక్తం చేసింది.

ఏపీ వార్తలు:

పెట్టుబడులకు స్వర్గ సీమ ఏపీ

సిస్కో జీసీసీ ఏర్పాటుకు విశాఖ అనుకూలం

ఏపీకి భారీగా పెట్టుబడులు సాధించే లక్ష్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబు ఆధ్వర్యంలో దావోస్ కు వెళ్లిన రాష్ట్ర బృందం .. పారిశ్రామిక వేత్తలు, పెట్టుబడి దారులతో విరామం లేకుండా చర్చలు జరుపుతోంది. పెట్టుబడులు, వ్యాపార కార్యకలాపాలకు ఏపీలో ఉన్న అనుకూల పరిస్థితులను వారికి వివరించి, రాష్ట్రంలో ఆయా సంస్థలను ఏర్పాటు చేయాలని కోరారు. ఏపీ ప్రతిపాదనలను పరిశీలిస్తామని వ్యాపార వేత్తలు హామీ ఇచ్చారు.

కంప్యూటర్ ల్యాబ్ లు, క్రీడా మైదానాల అభివృద్ధి --- గురుకులాల కార్యదర్శి మస్తానయ్య

రాష్ట్రంలోని పాఠశాలల్లో రూ. 1450 కోట్లతో కంప్యూటర్ ల్యాబ్ లు, క్రీడా మైదానాలు అభివృద్ధి చేస్తున్నట్లు ఏపీ గురు కులాల కార్యదర్శి వీఎన్ మస్తానయ్య తెలిపారు. విజయనగరం జిల్లాలోని బొబ్బిలి గురుకుల పాఠశాలను సందర్శించి, విలేకర్లతో మాట్లాడారు. 2026 వరకు 855 పాఠశాలల్లో ఆధునిక హంగులు కల్పించనున్నట్లు తెలిపారు. ఏపీ గురుకులం పరిధిలోని 50 పాఠశాలలు, 10 జూనియర్, ఒక డిగ్రీ కళాశాలలు ఉన్నాయన్నారు. ప్రత్యేక డిఎస్సీలో 190 పోస్టులు భర్తీ చేయాలని ప్రభుత్వానికి నివేదికలు ఇచ్చినట్లు చెప్పారు.

జాతీయ వార్తలు:

బుధాల్ గ్రామంలో 17 మంది 'మిస్టరీ' మరణాలు --- సీఎం ఒమర్ అబ్దుల్లా

రాజౌరీ జిల్లాలోని బుధాల్ గ్రామంలో మూడు కుటుంబాల్లో 17 మంది అనుమానాస్పద రీతిలో ప్రాణాలు కోల్పోయిన ఘటనలో కారణాలను త్వరలో బయట పెడతామని సీఎం ఒమర్ అబ్దుల్లా అన్నారు. జమ్మూ కాశ్మీర్ లోని అంతుచిక్కని మరణాలు అక్కడి ప్రజలను తీవ్రంగా కలవరపెడుతున్నాయి. బుధాల్ గ్రామంలో నెలన్నర వ్యవధిలో, మూడు కుటుంబాల్లో 17 మంది అనుమానాస్పద రీతిలో ప్రాణాలు కోల్పోయారు. ఈ నేపథ్యంలో ఆ కుటుంబాలను కలిసి, సానుభూతి తెలియజేసేందుకు జమ్మూ కాశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా ఆ గ్రామానికి విచ్చేసారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ... ఆ మరణాల వెనుక మిస్టరీ ఏంటో తెలుసుకునేందుకు దర్యాప్తు కొనసాగుతోందన్నారు. అన్ని ప్రశ్నలకు త్వరలోనే సమాధానం దొరుకుకుతుందని ప్రజలకు హామీ ఇచ్చారు.

ఆర్జీకర్ వైద్యురాలి మృతదేహంపై మహిళా డీఎన్ఏ ఆనవాళ్లు

దేశ వ్యాప్తంగా సంచలనం రేపిన ఆర్జీకార్ ఆసుపత్రి వైద్యురాలిపై హత్యాచారం కేసులో దోషి సంజయ్ రాయ్ కి న్యాయస్థానం జీవిత ఖైదు విధించిన సంగతి తెలిసిందే. విచారణలో భాగంగా సెంట్రల్ ఫోరెన్సిక్ లాబొరేటరీ కోర్టుకు సమర్పించిన రిపోర్టు లోని విషయాలు తాజాగా వెలుగులోకి వచ్చాయి. మృతురాలి శరీరంపై ఓ మహిళా డీఎన్ఏ ఆనవాలు లభించినట్లు అందులో పేర్కొంది. జూనియర్ వైద్యురాలి అత్యాచార ఘటనలో దోషిగా తేలిన సంజయ్ రాయ్ డీఎన్ఏ 100 శాతం మృతురాలి శరీరంపై కనుగొన్నారు. అదే విధంగా అతి కొద్ది స్థాయిలో ఓ మహిళా డీఎన్ఏ సైతం బయట పడింది. అయితే అది పొరపాటున ఈ డీఎన్ఏ తో కలిసిందా లేక సదరు మహిళ కూడా నేరంలో భాగమైందా అనే విషయంలో స్పష్టత రావాల్సి ఉంది.

కేజీ టు పీజీ ఉచిత విద్య

ఢిల్లీ మ్యానిఫెస్టో రెండో భాగాన్ని విడుదల చేసిన భాజపా

దేశ రాజధాని ఢిల్లీ లో ఎలాగైనా అధికారం దక్కించుకోవాలని ఉవ్విళ్లూరుతున్న భాజపా ... యువతే లక్ష్యంగా మ్యానిఫెస్టో రెండో భాగాన్ని విడుదల చేసింది. త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో తాము అధికారంలోకి వస్తే నిరుపేద విద్యార్థులకు ప్రభుత్వ విద్యాసంస్థల్లో కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్య అమలు చేస్తామని హామీ ఇచ్చింది. పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే యువతకు రూ. 15 వేల ఆర్థిక సహాయం అందజేస్తామని ప్రకటించింది. ఈ మేరకు సంకల్ప పాత్ర రెండో భాగాన్ని భాజపా సీనియర్ నేత అనురాగ్ ఠాకూర్ విడుదల చేశారు.

ఢిల్లీ ఎన్నికల బరిలో 70 స్థానాలకు 699 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. ఈ సారి నామినేష-న్ల పరిశీలన, ఉపసంహరణ గడువు పూర్తయ్యేసరికి 981 మంది అభ్యర్థులు 1522 నామినేషన్ పత్రాలు దాఖలు చేసినట్లు ఎన్నికల సంఘం తెలిపింది. ఈ సారి పోటీ చేసే వారి సంఖ్య కాస్త ఎక్కువే. అయితే ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్, భాజపా అభ్యర్థి పర్వేశ్ వర్మ, కాంగ్రెస్ అభ్యర్థి సందీప్ దీక్షిత్ పోటీ చేస్తున్న న్యూఢిల్లీ లోనే అత్యధికంగా 23 మంది పోటీలో ఉన్నారు. ఈ ఎన్నికల్లో ఆప్, కాంగ్రెస్ మొత్తంగా అన్ని స్థానాల నుంచి పోటీ చేస్తుండగా .. భాజపా 68 చోట్ల తన అభ్యర్థుల్ని బరిలో దించింది. మిగతా రెండు సీట్లను తన మిత్ర పక్షాలైన జేడీ (యూ), ఎల్జేపీ కి కేటాయించింది. బీజేపీ 69 స్థానాల్లో పోటీ చేస్తోంది.

### రాజ్యాంగ రచనలో బ్రాహ్మణులదీ కీలక పాత్రే

రాజ్యాంగాన్ని రూపొందించడంలో బ్రాహ్మణుల సహకారమూ కీలకమని బీఆర్ అంబేద్కర్ ప్రకటించా-రని కర్ణాటక హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కృష్ణ ఎస్. దీక్షిత్ అన్నారు. బెంగుళూరులో ఆదివారం రాత్రి ముగిసిన బ్రాహ్మణ మహా సభలో విశ్వామిత్ర అనే కార్యక్రమంలో ఆయన మాట్లాడారు . ముసాయిదా తయారీలో బిఎన్ రావు లేకపోతె రాజ్యాంగాన్ని సిద్ధం చేసేందుకు మరో పాతికేళ్ళు పట్టేదని తెలిపారు. ఇదే అంశాన్ని భండార్కర్ ఇన్ స్టిట్యూట్ లో అంబేడ్కర్ స్వయంగా పేర్కొన్నారన్నారు. బ్రాహ్మణ అనే పదాన్ని జ్ఞానంతో ముడిపెట్టి చూడాల్సిన అవసరం ఉందని అభిప్రాయం పడ్డారు.

అంతర్జాతీయ వార్తలు :

### అమెరికాను వణికిస్తున్న చలి

అమెరికా దక్షిణ భాగంపై శీతాకాల తుఫాను విరుచుకు పడింది. దీనివల్ల టెక్సాస్ నుంచి ఫ్లోరిడా రాష్ట్రం వరకు భారీగా మంచు కురుస్తోంది. సాధారణంగా ఈ ప్రాంతంలో అంత శీతల వాతావరణం ఏర్పడదు. కానీ తుఫాను దెబ్బకు మంగళవారం నుంచే విమానాల రాకపోకలను హ్యూస్టన్ విమానాశ్రయంలో బ్యాన్ చేశారు. సోమవారం మధ్యాహ్నానికి అమెరికా లోపల, వెలుపల 570 విమానాల రాకపోకలు రద్దయ్యా-యి. 5,800 విమానాలు ఆలస్యమయ్యాయి. దాదాపు 2 కోట్ల మంది పై శీతాకాల తుఫాను ప్రభావం చూపనుంది. న్యూయార్క్, జార్జియాలతో పాటు పలు రాష్ట్రాల్లో గవర్నర్ల శీతాకాల తుఫాను ఎమెర్జెన్సీ ని ప్రకటించి పాఠశాలలను మూసివేశారు.

ఫ్లోరిడాలో రికార్డు స్థాయిలో మంచు ... 2100 విమాన సర్వీసులు రద్దయ్యాయి. అమెరికాలోని పె-న్సికోలా ప్రాంతంలో 5--12 అంగుళాల మేరకు రికార్డు స్థాయిలో మంచు కురుస్తున్నట్లు వాతావరణ శాఖ పేర్కొంది. టెక్సాస్, లూసియానా, మిసిసిపి,అలబామా, జార్జియా, సౌత్ కరోలినా, ఫ్లోరిడా రాష్ట్రాల్లోని పలు ప్రాంతాల్లో 20 అంగుళాల తీవ్రతతో మంచు కురుస్తున్నట్లు వెల్లడించారు. దట్టమైన మంచు కురుస్తుం-డడంతో న్యూయార్క్, జార్జియాలతో పాటు పలు రాష్ట్రాల్లో గవర్నర్లు ఎమెర్జెన్సీ ని ప్రకటించారు. రోడ్లపై దట్టంగా మంచు పేరుకుపోవడం వల్ల వాహనాలు నిలిచి పోవడమే కాక, విపరీతమైన చలి కారణంగా టెక్సాస్, జార్జియా, మిల్వాకీలలో నలుగురు మరణించినట్లు ఏబీసీ న్యూస్ వెల్లడించింది.

## అమెరికా 47వ అధ్యక్షుడిగా డోనాల్డ్ ట్రంప్ ప్రమాణస్వీకారం

వాషింగ్టన్ లోని క్యాపిటల్ హిల్ రోటుండా లో అట్టహాసంగా జరిగిన ఈ కార్యక్రమానికి ప్రపంచ దేశాలకు చెందిన పలువురు అగ్రనేతలు, పారిశ్రామిక, టెక్ దిగ్గజాలు, అతిరథ మహారథులు, హాజరయ్యారు. ప్రమాణ స్వీకారోత్సవం అనంతరం ట్రంప్ తక్కువ సమయంలోనే స్పీచ్ ను ముగించారని చెప్పచ్చు. ట్రంప్ బాధ్యతలు స్వీకరించిన కొన్ని గంటల్లోనే వరుసగా ఎగ్జిక్యూటివ్ ఆర్డర్లు జారీ చేసారు. గత అధ్యక్షుడు జో బైడెన్ ఇచ్చిన 78 ఆదేశాలను రద్దు చేస్తూ, డజన్ల కొద్దీ కార్య నిర్వాహక ఆదేశాలను ఇచ్చారు. ఫెడరల్ డైవర్సిటీ, ఈక్విటీ, ఇన్ క్లూజన్ సిబ్బంది అందరికీ లేఆఫ్ లు ఇచ్చేందుకు సిద్ధమయ్యారు.

ట్రంప్ ప్రమాణ స్వీకారం చేసిన రోజు రాత్రి వరుసగా ఎగ్జిక్యూటివ్ ఆర్డర్లు అందుకుంటూ, వాటిపై సంతకాలు పెడుతూనే, మీడియా అడుగుతున్న
ప్రశ్నలకు సమాధానాలు చెప్పడం విశేషం. ఎగిక్యూటివ్ ఆర్డర్ లపై సంతకాలు చెయ్యడం అయిపోతూనే మీడియాకు థాంక్స్ చెప్పి ముగించి లేచారు.

తొలి రోజు పలువురికి క్షమాభిక్ష పెట్టగా, సిల్క్ రోడ్ డార్క్ వెబ్ వ్యవస్థాపకుడు రాస్ విలియం అల్బ్రెక్ట్ కూడా అందులో ఉన్నారు. అలాగే పలు కేసుల్లో దోషులను విడుదల చేస్తున్నారు. ఇక పాఠశాలల్లోనూ, చర్చిల్లోనూ అక్రమ వలసదారులు ఉంటే అరెస్టు చేయకూడదనే నిబంధనను తాజాగా ట్రంప్ ప్రభుత్వం తొలగించింది. దాంతో ఇకపై చర్చిలు, పాఠశాలల అక్రమ వలసదారుల అరెస్టుకు వీలు కలుగుతుంది.

ఈ తొలగింపు వల్ల ఇమ్మిగ్రేషన్ అండ్ కస్టమ్స్ ఎన్ ఫోర్స్ మెంట్, కస్టమ్స్ అండ్ బోర్డర్ ప్రొటెక్షన్ అధికారులు అరెస్టులను వేగవంతం చేసేందుకు అనుమతి లభించినట్లు అయింది. హంతకులు రేపిస్టులను పట్టుకోవడానికి తాజా ఉత్తర్వులు దోహదపడతాయని డిపార్ట్మెంట్ ఆఫ్ హోమ్ లాండ్ సెక్యూరిటీ ఈ నిర్ణయాన్ని సమర్థించింది.

## అమెరికాలో జన్మతః పౌరసత్వం రద్దు.... 22 రాష్ట్రాలు న్యాయ పోరాటం

అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ అధికారం చేపట్టిన తొలి రోజే పలు కీలక ఉత్తర్వులు జారీ చేశారు. ట్రంప్ ముందు నుంచీ చెబుతున్నట్లుగానే వలసలను కట్టడి చేసే దిశగా కఠినంగా వ్యవహరిస్తున్నారు. అందులో జన్మతః వచ్చే పౌరసత్వం రద్దు ఒకటి. దీనిపై డెమోక్రటిక్ పార్టీ నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. వారి పాలనలో ఉన్న 22 రాష్ట్రాలు ఈ నిర్ణయాన్ని న్యాయస్థానాల్లో సవాల్ చేశాయి. 22 రాష్ట్రాలు కలిసి రెండు వేర్వేరు వ్యాజ్యాలు దాఖలు చేశాయి. ట్రంప్ నిర్ణయం రాజ్యాంగ విరుద్ధమని, కాలిఫోర్నియా అటార్నీ జనరల్ వెల్లడించారు. అమల్లోకి రాకుండా వెంటనే నిలిపి వేయాలని కోర్టును కోరారు. సరైన పత్రాల్లేకుండా అమెరికాలో నివసిస్తున్న వారు దాదాపు 1. 40 కోట్లమంది ఉంటారని అంచనా. వీరిలో భారతీయులు సుమారు 7 లక్షల మంది మెక్సికో, సాల్వేడార్ తరువాత మనవాళ్లే ... ఎక్కువగా ఉన్నారు. వలస వచ్చిన వారికి అమెరికా గడ్డపై పిల్లలు పుడితే ఆ చిన్నారులకు సహజంగా పౌరసత్వాన్ని అందించే చట్టాన్ని ట్రంప్ రద్దు చేశారు. అమెరికా లో ఉన్న తల్లిదండ్రులలో ఒకరికైనా గ్రీన్ కార్డు కానీ, సిటిజెన్ షిప్ గాని ఉంటే వారికి ఈ పౌరసత్వం గురించిన ఇబ్బందులు ఉండవు. ట్రంప్ ఆదేశాలు ఫిబ్రవరి 19 నుండి అమలులోకి వస్తాయి .



సర్వేజనా: సుఖినోభవంతు

తీగవరపు శాంతి

# మహా కుంభమేళా



ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక సాంస్కృతిక సమావేశం మహాకుంభ్ ఈరోజు ప్రయాగ్‌రాజ్‌లో పౌష్ పూర్ణిమ నాడు అమృత స్నానంతో ప్రారంభమైంది. భక్తులు, యాత్రికులు, సందర్శకులు గంగా, యమునా ,సరస్వతి సంగమ ప్రదేశం అయిన త్రివేణి సంగమంలోని వివిధ ఘాట్లలో పవిత్ర స్నానాలును ఆచరించారు. 144 సంవత్సరాలకు ఒకసారి మాత్రమే జరిగే మహా కుంభ్ కు ఇప్పటివరకూ కోటి 50 లక్షల మంది హాజరయ్యారని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమం సురక్షితంగా చిరస్మరణీయంగా ఉండేలా చూసుకోవడానికి ప్రభుత్వం ఏడు అంచెల భద్రతను ఏర్పాటు చేసింది. పది వేల ఎకరాల్లో కుంభమేళాకు ఏర్పాట్లు జరిగాయని, ఏ సమయంలోనైనా 50 లక్షల మంది నుంచి కోటి మంది ఉండగలిగేలా సౌకర్యాలను కల్పించామని ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి  యోగి ఆదిత్యనాథ్ వెల్లడించారు. ఈ మహా కుంభమేళా ఫిబ్రవరి 26న మహాశివరాత్రి వరకు కొనసాగుతుంది.

మహా కుంభమేళా ప్రారంభం

 భారత దేశపు అతి పెద్ద ఆధ్యాత్మిక కార్యక్రమం, 144 సంవత్సరాలకు ఒక సారి వచ్చే మహా కుంభమేళా ఈరోజు ఉత్తర ప్రదేశ్ లోని ప్రయాగ్ రాజ్ లో ప్రారంభమయ్యింది. పుష్య పౌర్ణమి అయిన ఈరోజు మహా కుంభమేళా ప్రారంభానికి గుర్తుగా ప్రయాగ్ రాజ్ లోని త్రివేణి సంగమంలో మొదటి పవిత్ర స్నానంలో అధిక సంఖ్య లో భక్తులు పాల్గొన్నారు. సంస్కృతి, సాంకేతికతల సమ్మేళనంగా ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం ఈ మహా కుంభమేళా కోసం అత్యాధునిక ఏర్పాట్లను చేసింది.ఇదిలా ఉండగా తెలుగు రాష్ట్రాల నుండి



వెళ్లే యాత్రికుల కోసం దక్షిణ మధ్య రైల్వే 26 ప్రత్యేక రైళ్లను ఏర్పాటు చేసింది. ఈ రైళ్లు ఫిబ్రవరి 5 నుండి 27 వరకూ అందుబాటులో ఉండనున్నాయి. అదే విదంగా తూర్పు కోస్తా రైల్వే 7 ప్రత్యేక రైళ్లను మహా కుంభమేళా కోసం ఏర్పాటు చేసింది. జనవరి 16 నుండి ఈ రైళ్లు అంధుబాటులోకి రానున్నాయి.

ఉత్తరప్రదేశ్ లోని ప్రయాగ్ రాజ్ లో జరగనున్న మహా కుంభమేళా 2025 సందర్భంగా వచ్చే యాత్రికుల సౌకర్యార్ధం 13 వేల రైళ్లను నడపనున్నామని భారతీయ రైల్వే వెల్లడించింది . వీటిలో 10 వేల రెగ్యులర్ రైళ్లు, 3 వేలు ప్రత్యేక రైళ్లు ఉన్నాయి. ఈ రైళ్లు 50 రోజుల పాటు నడవనున్నాయి. ఈ రైళ్లు కుంభమేళా





ముందు, తరువాత 2 నుండి 3 రోజులు అదనంగా ఉంటాయని  ఉత్తర మధ్య రైల్వే ముఖ్య ప్రజా సంబంధాల అధికారి శశికాంత్ త్రిపాఠి తెలిపారు. లక్షలాది మంది భక్తులు, సందర్శకులకు  సమాచార, రవాణా సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం, రైల్వే అధికారులు కలిసి పని చేస్తున్నారని పేర్కొన్నారు. ఈనెల 13 నుంచి ఫిబ్రవరి 26వ తేదీ వరకు ప్రయాగ్ రాజ్ లోని గంగా, యమునా, సరస్వతి నదుల సంగమం వద్ద మహా కుంభమేళా జరగనుంది.

మహా కుంభమేళాలో భక్తుల భద్రత దృష్ట్యా గంగా, యమునా నదుల్లో పెద్ద సంఖ్యలో “జల్ పోలీసుల”-ను మోహరించారు. నదులలో భక్తులకు ప్రమాదం కలుగుకుండా భాద్యతలు నిర్వహించే ఈ సిబ్బందికి అండర్ వాటర్ డ్రోన్లు, సోనార్ సిస్టమ్స్ వంటి అధునాతన పరికరాలను అందుబాటులో ఉంచారు. నదుల సంగంలోని ప్రతి అంగుళాన్ని జల పోలీసులు పర్యవేక్షిస్తున్నారు. భక్తుల భద్రత కోసం జల్ పోలీసులు ఇప్పటివరకు 2 వేల 500 మంది సిబ్బందిని నియమించారు. మూడు జల్ పోలీస్ స్టేషన్లను ఏర్పాటు చేశారు. జల్ పోలీసుల కంట్రోల్ రూమ్ నుంచి భద్రతను పర్యవేక్షిస్తుండగా, మొత్తంగా 17 జల్ పోలీస్ సబ్ కంట్రోల్ రూమ్ లను ఏర్పాటు చేశారు. జాతర ప్రారంభానికి ముందు ఈ సిబ్బందిని మరింత పెంచి, మరో 1,300 మంది జల్ పోలీసు సిబ్బందిని నియమించనున్నారు. 8 కిలోమీటర్ల పరిధిలో నీటి లోతుల్లో బా-రికేడింగ్ చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా రెండు  రెస్క్యూ స్టేషన్లను ఏర్పాటు చేసి.. సిబ్బందిని మోహరించారు. అత్యవసర పరిస్థితుల్లో నాలుగు వాటర్ అంబులెన్సులు సిద్ధంగా ఉంచారు.


## మహా కుంభమేళాలో తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారి నమూనా ఆలయం

ప్రయాగ్ రాజ్ లో జరుగుతున్న  మహా కుంభమేళాలో  తిరుమల తిరుపతి దేవస్థానం ఏర్పాటు చేసిన శ్రీ వేంకటేశ్వర స్వామి వారి నమూనా ఆలయాన్ని టీటీడీ చైర్మన్ బి.ఆర్. నాయుడు సోమవారం సందర్శిం-చారు. ఈ సందర్భంగా ఆయన  మాట్లాడుతూ ఈ నెల 13 నుండి ఫిబ్రవరి 26వ తేది వరకు జరుగుతున్న మహా కుంభ మేళాలో శ్రీ వేంకటేశ్వర స్వామి వారి నమూనా ఆలయం ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందని అన్నారు. తిరుమలలో స్వామి వారికి నిర్వహించే నిత్యకైంకర్యాలను నమూనా ఆలయంలోనూ నిర్వహిస్తున్నామని తెలిపారు.




## హైదరాబాద్: చర్లపల్లి కొత్త టెర్మినల్ ను వర్చువల్ గా ప్రారంభించిన ప్రధాని నరేంద్రమోడీ


భారతీయ రైల్వేలు ప్రపంచంలోనే అతిపెద్దవని రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ పేర్కొన్నారు.గత పదేళ్ళలో ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో రైల్వే శాఖలో గణనీయమైన సంస్కరణలు వచ్చాయని చెప్పారు.హైదరాబాద్ చర్లపల్లి కొత్త టెర్మినల్ ను ప్రధాని నరేంద్రమోడీ వర్చువల్ గా ప్రారంభించారు. అమృత్ భారత్ లో భాగంగా చర్లపల్లి కొత్త టెర్మినల్ ను నిర్మించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గవర్నర్ మాట్లాడుతూ తెలంగాణ లో రైల్వేల అభివృద్ధికి గణనీయంగా నిధులు పెంచారని అన్నారు.ప్రధాని ముందు చూపుతో మేకిన్ ఇండియా లో భాగంగా గత పదేళ్ల కాలం భారత్ ను ముందుకు నడిపిందన్నారు.దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో అనేక కొత్త ప్రాజెక్టులు మంజూరు చేసారని చెప్పారు.ఎప్పటికపుడు మారుతున్న కాలానికి దృష్ట్యా అభివృద్ధి చేస్తున్నారని తెలుపరు బైట్ కేంద్ర గనులు శాఖ మంత్రి Kకిషన్ రెడ్డి మాట్లాడుతూ గత 4 ఏళ్లుగా చర్లపల్లి టెర్మినల్ ను అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని అన్నారు.రాబోయే రోజుల ట్రాఫిక్ రద్దీకి అనుగుణంగా ఈ స్టేషన్ ని అభివృద్ధి చేశామన్నారు. 400కోట్లకు పైగా అత్యధునాతన సదుపాయాలు ఏర్పాటు చేశారని చెప్పారు. రైల్వే శాఖ చర్లపల్లి టెర్మినల్ పై ప్రత్యేక శ్రద్ధ తీసుకుని అభివృద్ధి చేసిందన్నారు బైట్ కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి సోమన్న మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ తీసుకుంటున్న చర్యలు వల్ల దేశం ప్రపంచంలో అగ్రస్థానం వైపు సాగుతుందన్నారు.తెలంగాణ-



లో రైల్వే ప్రాజెక్టుల కోసం భారీగా నిధులు ఈస్ట్Uన్నామని అన్నారు బైట్ మరో కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ రైల్వేల ఆధునికీకరణ ప్రధాని నరేంద్ర మోడీ తోనే సాధ్యమవుతుందన్నారు.గతంలో అభివృద్ధి అంటే కొన్ని చిన్న చిన్న పనులు చేసి వదిలేసేవరని దుయ్యబట్టారు. ఇప్పుడు శాశ్వత అభివృద్ధి ని ప్రధాని చేసి చూపిస్తు-న్నారని అన్నారు బైట్ రాష్ట్ర పరిశ్రమలు ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ రైల్వే స్టేషన్ కు సంబంధించిన లింక్ రోడ్ల అభివృద్ధి జరగాలన్నారు.తమ ప్రభుత్వ హయాంలో రహాదురుల అబివృద్ది కి పెద్ద పీట వేస్తున్నామని చెప్పారు.కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి మరిన్ని ప్రాజెక్టులు ఇవ్వాలని అన్నారు

## హైదరాబాద్ లో నిర్వహిస్తున్న అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనలో తొలిసారి స్టాల్ ని ఏర్పాటు చేసింది గణాంకాల శాఖ

అసంఘటిత రంగంలోనూ గణాంకాల వివరాలు తీసుకునే ప్రయత్నం చేస్తున్నామని జాతీయ గణాంకాల సంస్థ తెలంగాణ శాఖ పేర్కొంది.హైదరాబాద్ లో నిర్వహిస్తున్న అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనలో తొలిసారి స్టాల్ ని ఏర్పాటు చేసింది గణాంక ల శాఖ.స్టాల్ ని ప్రారంభించిన తెలంగాణ సంచాలకులు అజిత్ కుమార్ మాట్లాడుతూ 75 సంవత్సరాల గణాంకల శాఖ తొలిసారి ఇక్కడ ప్రజల అవగాహన కోసం స్టాల్ ని ప్రారంభించామని చెప్పారు. ఇప్పటికే అనేక శాఖల్లో సర్వే లు చేస్తూ ప్రజలకు అవసరమైన అంశాలపై ప్రభుత్వాలకి నివే-దికలు ఇస్తున్నామని అన్నారు. ఇందులో భాగంగానే ప్రతి శాఖ లో ప్రజలకు అవసరమయ్యే అంశాలకు సంబంధించి పలు సర్వే లు చేశామని చెప్పారు.






అసంఘటిత రంగంలోనూ ప్రాధాన్యత అంశాలపై ప్రభుత్వాలకు సర్వేలు చేసి ఆయా అంశాలపై నివేదికలు ఇస్తామని ఆయన అన్నారు

## హైదరాబాద్ చిక్కడపల్లి పోలీస్ స్టేషన్ కు అల్లు అర్జున్



సినీ నటుడు అల్లు అర్జున్ హైదరాబాద్ చిక్కడపల్లి పోలీస్ స్టేషన్ కు వచ్చారు.సంధ్య థియేటర్ ఘటనలో ఇటీవలే నాంపల్లి కోర్టు అల్లు అర్జున్ కు రెగ్యులర్ బెయిల్ మంజూరు చేసింది.బెయిల్ మంజూరు క్రమంలో ప్రతి ఆదివారం చిక్కడపల్లి పోలీస్ స్టేషన్ లో హాజరు కావాలని ఆదేశించింది. కోర్టు ఆదేశాల నేపథ్యంలో అల్లు అర్జున్ ఆదివారం ఉదయం పోలీసు స్టేషన్ చేరుకొని అక్కడి హాజరు రిజిస్టర్లో సంతకం చేశారు.మరోవైపు అల్లు అర్జున్ వస్తున్నాడని తెలియడంతో పెద్ద ఎత్తున అభిమానులు చిక్కడ పల్లి చేరుజున్నారు.ఇదిలా ఉండగా ఆదివారం అల్లు అర్జున్ కిమ్స్ ఆసుపత్రికి వెళ్తారని వార్తలు వచ్చాయి.దీంతో రాంగోపాల్ పేట పోలీసులు అల్లు అర్జున్ ను రావొద్దంటు నోటీసులు జారీ చేశారు. ఏదైనా అవాంఛనీయ ఘటనలు జరిగితే అల్లు అర్జున్ దే బాధ్యత అని పోలీసులు స్పష్టం చేసారు

## ఫార్ములా-ఈ ఏసీబీ తనిఖీలు



ఫార్ములా-ఈ రేసు అవకతవకల కేసుకు సంబంధించి అవినీతి నిరోధక శాఖ -ఏసీబీ అధికారులు హైదరాబాద్ లోని హెచ్ ఎండీఏ మాజీ కమిషనర్ అరవింద్ కుమార్, హెచ్ఎండీఏ మాజీ చీఫ్ ఇంజినీర్ బీఎల్ ఎన్ రెడ్డి హైదరాబాద్ నివాసాల్లో తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఈ కేసులో వారి-

ద్దరిని ఏ2, ఏ3 నిందితులుగా ఏసీబీ చేర్చింది. ఏ1గా మాజీ మంత్రి తారక రామారావు పేరును చేర్చింది. కాగా, ఈ ఉదయం నుంచి గ్రీన్ కో కార్యాలయాల్లో కూడా ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహిస్తున్నారు. హైదరాబాద్, విజయవాడ, మచిలీపట్నం ఆఫీసుల్లో ఏకకాలంలో ఈ సోదాలు కొనసాగుతున్నాయి . గ్రీన్ కో అనుబంధ సంస్థ ఏస్ నెక్టన్ జెన్‌లోనూ ఏసీబీ అధికారులు సోదాలు చేపడుతున్నారు.

ఫార్ములా-ఈ రేసు అవకతవకల కేసుకు సంబంధించి, రాష్ట్ర మాజీ మంత్రి, BRS కార్యనిర్వాహక అధ్యక్షుడు K తారక రామారావు దాఖలు చేసిన క్వాష్ పిటిషన్ ను తెలంగాణా హైకోర్టు ఈ రోజు కొట్టివేసింది. రాష్ట్ర అవినీతి నిరోధక శాఖ -ACB తనపై నమోదు చేసిన కేసును కొట్టివేసేలా ఆదేశాలివ్వాలని కోరుతూ తారక రామారావు ఈ పిటిషన్ దాఖలు చేసుకున్నారు. ఈ విషయమై వాదోపవాదాలు విన్న హైకోర్టు ధర్మాసనం ఈ తీర్పు వెలువరించింది. ఇలా ఉండగా, హై కోర్టు ఈ రోజు తీర్పు వెలువరించనున్న నేపథ్యంలో, ఫార్ములా-ఈ రేసు ఆరోపణల విషయమై ED విచారణకు హాజరుకాలేననీ, మరో తేదీని ప్రకటించాల్సిందిగా కూడా తారక రామారావు కోరారు.

ఫార్మూలా – ఈ రేసు కేసులో ఆర్థిక అవకతవకల ఆరోపణలు ఎదుర్కొంటున్న బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కె. తారక రామారావు హైదరాబాద్ లోని ఎకనామిక్ డైరెక్టరేట్ ఆఫీస్ విచారణ నిమిత్తం హాజరయ్యారు. ఈడీ అధికారులు ఈ కేసుకు సంబంధించి ఆయనను విచారిస్తున్నారు. ఈ కేసులో తారక రామారావు ఏ1 ముద్దాయిగా ఉన్నారు. ఇప్పటికే సీనియర్ ఐఏఎస్ అధికారి మాజీ హెచ్ఎండీఏ కమిషనర్ అరవింద్ కుమార్, మాజీ హెచ్ ఎండీ ఏ చీఫ్ ఇంజనీర్ బీఎల్ ఎన్ రెడ్డిని ఈడీ విచారించింది.

ఫార్ములా ఇ-రేస్ కేసులో నిధుల దుర్వినియోగం ఆరోపణలు ఎదుర్కొంటున్న ఏ-1గా ఉన్న బి.ఆర్.ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షులు తారక రామారావు ఈ రోజు బంజారాహిల్స్ లోని అవినీతి నిరోధక శాఖ కార్యాలయానికి హాజరయ్యారు. కేసులో తన న్యాయవాదుల సమక్షంలో ఏసీబి కోర్టు విచారణ జరగాలని మాజీ మంత్రి తరాక రామారావు కోరారు. అందుకు అధికారులు అనుమతించక పోవడంతో విచారణకు ప్రక్రియకు ఆయన సహకరించకుండానే వెనుదిరిగారు. రాజ్యాంగం, చట్టాల పట్ల గౌరవం ఉన్నందుననే, ఈ కేసుకు సంబంధించిన తీర్పును కోర్టు రిజర్వు చేసినప్పటికీ ఏసీబీ విచారణకు హజరు కావాలని భావించానని అన్నారు. ఏసీబీ అడిగిన ప్రశ్నలకు కావలసిన సమాచారాన్ని లిఖిత పూర్వకంగా అందచేస్తానని తెలిపారు. న్యాయవాదుల సమక్షంలో విచారణ జరపడానికి అభ్యంతరం ఏముందని ప్రశ్నించారు.

## ఆదిలాబాద్: ఇంద్రవెల్లి అమరవీరుల స్థూపం వద్ద నివాళులు అర్పించిన బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

*ఇంద్రవెల్లి అమరవీరుల స్థూపం వద్ద నివాళులు అర్పించిన బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత* *రైతుల పక్షాన బిఆర్ఎస్ పోరాటం చేస్తుంది* *తమపై ఎన్ని కేసులు పెట్టినా భయపడేది లేదు* *బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత* కాంగ్రెస్ ప్రభుత్వం బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ పైన తమ పార్టీ నాయకులపైన ఎన్ని కేసులు పెట్టిన భయపడేది లేదని నిజామాబాద్ బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలో పర్యటనలో భాగంగా.. దారిలో వెళుతుండగా ఆదిలాబాద్ జిల్లాలోని ఇంద్రవెల్లి అమరవీరుల స్తూపం వద్ద బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్,మరియు స్థానిక బిఆర్ఎస్ నాయకులతో కలిసి అమరులకు నివాళులు అర్పించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. ఆదివాసి పోరాట యోధులకు సంబంధించినటువంటి ఈ ఇంద్రవెల్లి స్థూపం దగ్గర ఉండడం ఇవాళ నర నరాన వారు చేసినటువంటి ఆదివాసీలు భూమి

భూక్తి కోసం వారు చేసినటువంటి త్యాగాన్ని ఒక పులకరింత లాగా ఉన్నది మరి వారి త్యాగాలను గుర్తుచేసుకొని తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకుంటూ వచ్చినామన్నారు. అమరులు ఏదైతే భూమి కోసం పోరాటం చేసారో తెలంగాణ రాష్ట్రంలోనే కేసీఆర్ ఈ మొత్తం యావత్ తెలంగాణ ప్రదేశంలో ఉండేటటువంటి గిరిజన ఆదివాసీ సోదరులందరికీ కూడా భూమి మీద హక్కులు ఉండాలని చెప్పి నాలుగున్నర లక్షల ఎకరాలకు భూమి హక్కులు అటవి హక్కు-లను రెండున్నర లక్షల ఎకరాల పైచిలుకు ఆదివాసి గిరిజనుల సోదరులకు ఇవ్వడం జరిగిందన్నారు. బిఆర్ఎస్ పార్టీ కేసీఆర్ గారి హయాంలో మరి భుక్తి కోసం భూమి కోసం పోరాటం చేసినటువంటి వీరులందరినీ కూడా గౌరవించుకో-వడం జరిగిందని, అటువంటి త్యాగం వారు చేసినటువంటి పోరాటం మమ్మల్ని ఇంకా ఉత్తేజమిస్తుంది.. మాకు ప్రజల పక్షాన... ఆదివాసీల పక్షాన.. గిరిజనుల పక్షాన... మహిళల పక్షాన... దళితుల పక్షాన.. బహుజనులందరి పక్షాన.. నిలబడి పోరాటం చేసేటటువంటి ఒక స్ఫూర్తిని బిఆర్ఎస్ ప్రతి సైనికుడు కూడా ఇవాళ ఇంద్రవెల్లి స్తూపం దగ్గర నుంచి తీసుకుంటా ఉన్నామని, వారి త్యాగాలు.. మరువలేని వారి పోరాటాలు... మరువలేనటువంటి వారి పోరాట ఉత్తేజంతో ఉన్నటువంటి ఈ తెలంగాణలో మరి ఇప్పుడు నడుస్తున్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రైతుల అన్యాయం జరుగుతోందన్నారు. మహిళల అన్యాయం జరుగుతోంది.. ఎవరైనా గొంతు ఎత్తి రైతుల పక్షాన.. మహిళల పక్షాన.. బహుజనుల పక్షాన మాట్లాడితే వెంటనే వారి మీద కేసులు పెట్టి ఇబ్బంది పెడుతున్నటువంటి పరిస్థితి ఉందన్నారు. ఇవాళ బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మీద కూడా రకరకాల కేసులు పెట్టి కేసులు పెట్టి ఏసిబి పేరుతో ఇంకోదాని పేరుతోనే కక్షపూరితమైన వ్యవహారం ఈ ప్రభుత్వం చేస్తుందో తెలంగాణ ప్రజలం-దరూ కూడా గమనిస్తాఉన్నారన్నారు. మరి మీ ద్వారా మీడియా మిత్రులందరి ద్వారా ఇంద్రవెల్లి స్థూపం దగ్గర నుంచి తెలంగాణ బిడ్డలందరికి కూడా తెలియజేస్తున్నాం.. ఎట్లాంటి కేసులు పెట్టిన ఎవరు కూడా భయపడేది లేదు.. ఖచ్చితంగా ప్రజల పక్షాన ప్రజలకు రావాల్సిన హక్కుల కోసం మా వానిని వినిపిస్తూనే ఉంటాం.. మా పోరాటం కొనసాగిస్తూనే ఉంటామన్నారు. నిన్నటికి నిన్న ఈ ప్రభుత్వం మొదలు 15,000 ఇస్తాము ఎకరానికి రైతుకి రైతు భరోసా అని చెప్పి దాన్ని తగ్గించి 12,000 ఇస్తామని చెప్తే ఇవాళ బీఆర్ఎస్ పార్టీ పిలిపిచ్చింది ధర్నా చేస్తామని, ప్రభుత్వం మరి ఇటువంటి కక్షపూరితమైనటువంటి కేసులతో వేధిం-చేటటువంటి కార్యక్రమం పెట్టుకున్నది.. ఈ విషయాన్ని ప్రజలందరూ కూడా గమనిస్తున్నారు.. ప్రజాకోర్టు-లో ఈ కాంగ్రెస్ ప్రభుత్వంకు శిక్ష తప్పదు అని, ఈ ఇంద్రవెల్లి స్తూపం దగ్గర నుంచి మేము చాలా సగర్వంగా తెలియజేస్తున్నామన్నారు.



## హైడ్రా ప్రధాన కార్యాలయం బుద్ధ భవన్‌లో ఈ రోజు నుంచి ఫిర్యాదుల స్వీకరణ

హైడ్రా ప్రధాన కార్యాలయం బుద్ధ భవన్‌లో ఈ రోజు నుంచి ఫిర్యాదుల స్వీకరణ ను ప్రారంభించారు. హైడ్రా కమిషనర్ రంగానాథ్ స్వయంగా ఫిర్యాదులు స్వీకరిస్తున్నారు. ప్రభుత్వ పార్కులు, స్థలాలు, చెరు-వులకు సంబంధించి ఆక్రమణలపై నేరుగా ప్రజల నుంచి ఫిర్యాదులు తీసుకుంటున్నామని రంగనాథ్ తెలియపారు. ఫిర్యాదు దారులు పూర్తి ఆధారాలతో రావాలని కోరారు. చెరువులు, కుంటలు, నాలాల ఆక్రమణల ఫిర్యాదులపై ప్రత్యేకంగా దృష్టిసారించామని తెలిపారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి  అధ్యక్షతన రాష్ట్ర కేబినెట్ భేటీ



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన రాష్ట్ర కేబినెట్ భేటీ అయ్యింది.. ఈ  సమావేశంలో మంత్రివర్గం పలు అంశాలపై కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది.  'రైతు భరోసా' విధివిధానాలు నేటి సమావేశం-లో ఖరారు చేయనున్నట్లుగా తెలుస్తోంది. చర్చలు, సంప్ర-దింపుల తరువాత కేబినెట్ సబ్ కమిటీ  రైతు భరోసాపై విధివిధానాలను రూపొందించింది. పంట వేసిన రైతులందరికీ  పెట్టుబడి సాయం ఇవ్వాలని సబ్ కమిటీ సూచించింది.  రైతు కూలీలకు ఏడాదికి 12 వేల రూపాయలు ఇచ్చే అంశపైనా కేబినెట్ నిర్ణయం తీసుకునే అవకాశముంది.  కొత్త రేషన్ కార్డుల జారీ,  రేషన్ షాపుల ద్వారా సన్నబియ్యం పంపిణీ అంశాలు కూడా సమావేశంలో  చర్చకు వచ్చే అవకావముంది. ఇక ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం లబ్ధిదారులకు సబ్సిడీ రేట్లతో ఇసుక, సిమెంట్, స్టీలు సరఫరా చేయాలన్న ప్రతిపాదనపై చర్చిస్తా-రని సమాచారం. స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్ల  ఖరారు కోసం ఏర్పాటైన డెడికేటెడ్ కమిషన్‌కు సర్వే గణాంకాలు ఇచ్చేందుకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చే అవకావశముందని చెబుతున్నారు. యాదగిరిగుట్ట ఆలయానికి టీటీడీ తరహాలో ప్రత్యేక బోర్డు ఏర్పాటు చేయడంపైనా  మంత్రి మండలి నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని చెబుతున్నారు.

## పోలవరం ప్రాజెక్టు నిర్మాణం  కారణంగా తెలంగాణపై  ప్రభావాన్ని అధ్యయనం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం



పోలవరం ప్రాజెక్టు నిర్మాణం కారణంగా తెలంగాణపై  ప్రభా-వాన్ని అధ్యయనం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. పోలవరం ప్రభావంపై ఐఐటీ హై-దరాబాద్ బృందంతో అధ్యయనం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. నెల రోజుల్లో సమగ్ర నివేదిక సిద్ధం

చేయాలని సూచించారు. ఐఐటీ హైదరాబాద్ బృందంతో సమన్వయం చేసుకునేందుకు ప్రత్యేక అధికారిని నియమించాలని సూచించారు.. భద్రాచలం ఆలయానికి ముప్పు ఏర్పడే అవకాశాలపై ఈ బృందం అధ్యయనం చేయనుంది. 2022లో వచ్చిన వరదల వల్ల భద్రాచలం ముంపునకు గురైందని, 27 లక్షల క్యూసెక్కుల వరద నీరు వచ్చిందని అధికారులు సీఎం దృష్టికి తీసుకెళ్లారు. ఏపీ ప్రభుత్వం కొత్తగా బనకచర్ల ప్రాజెక్టు చేపడుతోందని.. ఆ ప్రాజెక్టుకు ఎలాంటి అనుమతులు లేవని అధికారులు సీఎంకు వివరించారు. తెలంగాణ అభ్యంతరాలను ఏపీ సీఎస్‌కు తెలపాలని, అవసరమైతే గోదావరి బోర్డు, కేంద్ర జలశక్తి- శాఖకు లేఖలు రాయాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు.

## సనాతన ధర్మానికి అది అంతం లేదని ,భారతజాతిది ఒకే ధర్మామన్న రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ



సనాతన ధర్మానికి అది అంతం లేదని ,భారతజాతి ది ఒకే ధర్మామని రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఉద్భోధించారు. సమాజంలో ప్రతి ఒక్కరు శాంతి సౌభ్రాతృత్వాలతో మెలాగలన్నారు.ధర్మాన్ని రక్షించడమే మన సంప్రదయమని చెప్పారు.అమరవాని ఫౌండేషన్ నేతృత్వంలో భాగ్యనగర్ భారతీయ సంస్కృతి సమ్మేళనం హైదరాబాద్ రాజ్ భవన్ ప్రాంగణంలో జరిగింది.దేశ వ్యాప్తంగా పలు ప్రాంతాలకు చెందిన వివిధ వర్గాల వారు ఈ సమ్మేళనం లో పాల్గొన్నారు.సాంస్కృతిక కార్యక్రమాలు ఇతర అంశాలపై రోజంతా రాజ్ భవన్ ప్రాంగణం సందడిగా మారింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ మాట్లాడుతూ అమరవాని ఫౌండేషన్ ఎన్నో సామాజిక కార్యక్రమాలు చేస్తుందని చెప్పారు.విద్య వ్యాప్తి ధర్మ వ్యాప్తికి ఫౌండేషన్ చేస్తున్న సేవలు నిరూపమానమని పేర్కొన్నారు.కాగా ప్రపంచంలో నే భారతీయ సంస్కృతి ప్రత్యేకత కలిగి ఉందన్నారు.దేశంలోని అన్ని మతాలు ఒకే ధర్మాన్ని ఆచరిస్తున్నాయని చెప్పారు. బైట్ అమరవాని ఫౌండేషన్ ట్రస్టీ సభ్యుడు డాక్టర్ మదన్ మాట్లాడుతూ హైదరాబాద్ లో జరిగిన సమ్మేళనం స్ఫూర్తిని ఇచ్చిందన్నారు.ఇక్కడ నిర్వహించిన భాగ్యనగర్ భారతీయ సంస్కృతి కార్యక్రమంలో అనేక మంది పాలజ్కన్నారని చెప్పారు.దేశంలో ఇది మూడవ సారి నిర్వహించమన్నారు బైట్ 2022 మిసెస్ ఇండియా సుసమదు మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల నుంచి అమరవాని ఫౌండేషన్ కార్యక్రమాలకు ప్రాతినిధ్యం వహించడం ఆనందంగా ఉందన్నారు

## ఈ నెల 28 వ తేదీన ఆదిలాబాద్ జిల్లా నాగోబా జాతర

ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండలం కేస్లాపూర్ లోని అదివాసీల ఆరాధ్య దైవం నాగోబా జాతర ఈ నెల 28 వ తేదీన నిర్వహిస్తున్నట్లు



జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఆలయ పీఠాధిపతి మెస్రం వెంకట్ రావు తెలియజేశారు. పుష్యమాసాన్ని పురస్కరించుకుని నాగోబా ఆలయంలో జిల్లా అధికారులు, మెస్రం వంశీయులు ప్రత్యేక పూజలు నిర్వహించి నాగోబా జాతరకు శ్రీకారం చుట్టారు. అనంతరం మెస్రం వంశీయులు, అధికారులతో జాతర ఏర్పాట్ల పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసారి జాతర ఘనంగా నిర్వహించాలి, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, అన్నీ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని దిశా నిర్దేశం చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఆలయ పీఠాధిపతి మెస్రం వెంకట్ రావు దూరదర్శన్ తో మాట్లాడుతూ అదివాసీల ఆరాధ్యదైవం, రాష్ట్ర పండుగగా గుర్తింపు పొందిన కేస్లాపూర్ నాగోబా జాతర ను వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 28 న జరిగే నాగోబా మహా పూజాతో జాతర ప్రారంభమవుతుందని, 31 వ తేదీ ప్రజా దర్బార్ నిర్వహిస్తునట్లు వివరించారు. రెండు తెలుగు రాష్ట్రాల తో పాటు దేశవ్యాప్తంగా భక్తులు నాగోబా దర్శనానికి తరలి రానున్నారని వారికి అన్నీ సౌకర్యాలు కల్పిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ గౌస్ ఆలం, ఉట్నూర్ సబ్ కలెక్టర్ యువరాజ్ మర్మట్, ఉట్నూర్ ఐటిడిఏ పీవో ఖుష్బు గుప్తా, మెస్రం వంశీయులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు .

## :ఖమ్మంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పర్యటన



సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా తమ ప్రభుత్వ పాలన సాగుతోందని  రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. కూసుమంచి మండలంలోని  లోక్య తండా, కొక్య తండా గణ్య తండాలకు NREGS పథకం కింద మంజూరైన అంతర్గత సీసీ రోడ్డు నిర్మాణ పనులకు మంత్రి పొంగులేటి, ఎంపీ రఘురామ్ రెడ్డితో కలిసి శంకు-

స్థాపన చేశారు. అనంతరం కూసుమంచిలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో CMRF లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ తాము ఇచ్చిన హామీల అమలుపైనే ప్రభుత్వం దృష్టి పెట్టిందని తెలిపారు.లోటు బడ్జెట్ లో ఉన్నా,ఇచ్చిన మాట నిలబెట్టుకుంటామని స్పష్టం చేశారు. ప్రజా పాలనలో రాష్ట్ర వ్యాప్తంగా 80 లక్షల మంది ఇళ్ళకి దరఖాస్తు చేసుకున్నారని, ఇప్పటికే 30 లక్షల మంది యాప్ ద్వారా సర్వే చేశామని తెలిపారు. డబల్ బెడ్ రూమ్ ఇల్లు పూర్తయిన వాటిని ఇస్తూ మిగతావి కూడా పూర్తి చేస్తామన్నారు. రైతులకు ఇచ్చిన హామీలను కానీ యువతకు ఇచ్చిన హామీలు అన్నింటిని అమలు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు.

## ప్రపంచ తెలుగు సమాఖ్య 12వ ద్వైవార్షిక మహాసభలు



నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని తెలుగువారు అన్ని రంగాల్లో రాణించాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచించారు. హైదరాబాద్‌లో ప్రపంచ తెలుగు సమాఖ్య 12వ ద్వైవార్షిక మహాసభలను ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ‘‘అనంతపురం నుంచి ఆదిలాబాద్ వరకు..శ్రీకాకుళం నుంచి పాలమూరు వరకు ఎక్కడ ఉన్నా తెలుగువారంతా ఒక్కటేనని చంద్రబాబు నాయుడు తెలిపారు.

## భారత్‌పోల్

సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్(సిబిఐ) అభివృద్ధి చేసిన భారత్‌పోల్ పోర్టల్‌ను కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ఈరోజు న్యూఢిల్లీలో ప్రారంభించారు. సైబర్ నేరాలు,ఆర్థిక నేరాలతో సహా అంతర్జాతీయ నేరాలను ఎదుర్కోవడానికి ఈ పోర్టల్ను అభివృద్ధి చేశారు.ఈ సందర్భంగా కేంద్ర హోంమంత్రి అమిత్ షా మాట్లాడుతూ.. అంతర్జాతీయ దర్యాప్తును భారత్‌పోల్ పోర్టల్ మరింత సులభతరం చేయనుందన్నారు. అవసరమైన సమాచారాన్ని పొందడానికి ఇప్పుడు దర్యాప్తు సంస్థలు ఇంటర్‌పోల్‌తో అనుసంధానమవచ్చని తెలిపారు. మాదక ద్రవ్యాల అక్రమ రవాణా, ఆయుధాల స్మగ్లింగ్, ఉగ్రవాద సంబంధిత నేరాలు, మానవ అక్రమ రవాణాకు సంబంధించిన కేసులను పరిష్కరించడంలో ఈ పోర్టల్ సహాయపడుతుందన్నారు.

## డిల్లీ అసెంబ్లీ ఎన్నికలు



డిల్లీ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్‌ను కేంద్ర ఎన్నికల సంఘం ఈరోజు ప్రకటించింది.70 శాసనసభ స్థానాలున్న డిల్లీ అసెంబ్లీకి ఒకే విడతలో ఫిబ్రవరి 5న ఎన్నికలు జరగనున్నాయి. ఫిబ్రవరి 8న ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలను ప్రకటిస్తామని ఎన్నికల ప్రధాన అధికారి రాజీవ్ కుమార్ ఈరోజు న్యూ డిల్లీ లో పాత్రికేయుల సమావేశంలో వెల్లడించారు. ఈ సందర్భంగా ఈవీఎం ట్యాంపరింగ్, ఓటర్ల జాబితాలో అవకతవకలు జరిగాయంటూ ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలపై ఆయన స్పందిస్తూ ఈవీఎంలను హ్యాక్ చేసే అవకాశం లేదని న్యాయస్థానాలు ఇప్పటికే 42 సార్లు తీర్పులు చెప్పాయని గుర్తుచేశారు. ఓటరు జాబితాలో పేర్ల చేరిక, తొలగింపులకు సంబంధించి విధివిధానాలను పాటిస్తున్నామన్నారు

## ఈగల్ బృందం

మాదకద్రవ్యాల నేరాలను అరికట్టడంతో పాటూ గంజాయి నిర్మూలన కోసం రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన యాంటీ నార్కోటిక్స్ “ఈగల్” బృందం ఈరోజు అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరులో పర్యటించింది. ఈగల్ టీం ఐజి ఆకే రవి కృష్ణ నాయకత్వంలో జిల్లా పోలీసులు పెదబయలు మండలం పాతపాడు గ్రామంలో సుమారు 8 ఎకరాల గంజాయి సాగును ధ్వంసం చేసారు. అనంతరం రవి కృష్ణ స్థానికులతో మాట్లాడి గంజాయి సాగు వల్ల కలిగే అనర్థాలను వివరించారు. గంజాయి సాగు, రవాణా అరికట్టేందుకు...ప్రజల భాగస్వామ్యం అవసరమన్నారు. డ్రోన్ సేవల ద్వారా అక్రమ మాదకద్రవ్య ఉత్పత్తి పెరుగుతున్న ముప్పును ఎదుర్కొనే ప్రయత్నం కొనసాగుతోందన్నారు

## నరేంద్ర మోడీ విశాఖపట్నంలో పర్యటన

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రేపు విశాఖపట్నంలో పర్యటించనున్నారు. విశాఖలోని ఆంధ్ర విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన సాయంత్రం పాల్గొనున్నారు. అంతకముందు సిరిపురం దత్ ఐ ల్యాండ్ నుండి సభా ప్రాంగణం వరకు సుమారు 1.5 కిలో మీటర్ల మేర రోడ్ షో జరగనుంది.. ఈ రోడ్ షో 45 నిముషాల పాటు కొనసాగనుంది. రోడ్ షో లో నరేంద్ర మోడీతో పాటు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కూడా పాల్గొంటారు. రేపు జరగబోయే సభా ప్రాంగణానికి 2 కిలోమీటర్ల పరిధిలోని రోడ్డు మార్గాల్లో పోలీసులు పలు

ట్రాఫిక్ ఆంక్షలు జారీ చేశారు.
ప్రధానమంత్రి నరేంద్ర మోదీ బుధవారం ఆంధ్రప్రదేశ్ లో పర్యటించనున్నారు. ఈ పర్యటనలో భాగంగా విశాఖపట్నం, అనకాపల్లి జిల్లాలో 2 లక్షల కోట్ల రూపాయల విలువైన ప్రాజెక్టులను ప్రారంభించి జాతికి అంకితం చేయనున్నారు. ఇందులో భాగంగా అనకాపల్లి జిల్లా పూడిమడక వద్ద NTPC గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ గ్రీన్ హైడ్రోజన్ హబ్ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేయనున్నారు. నేషనల్ గ్రీన్ హైడ్రోజన్ మిషన్ కింద దేశంలో చేపడుతున్న మొట్ట మొదటి గ్రీన్ హైడ్రోజన్ హబ్ ప్రాజెక్ట్ ఇది. గురువారం ఒడిషా రాష్ట్రం చేరుకొని 18వ "ప్రవాసీ భారతీయ దివస్"ను ప్రారంభించనున్నారు

## నరేంద్ర మోదీ పర్యటనకు అన్ని ఏర్పాట్లు

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పర్యటనకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరఫున అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలియజేశారు. విశాఖపట్నంలో బుధవారం ప్రధానమంత్రి పర్యటించనున్న నేపథ్యంలో జిల్లా కలెక్టరు కార్యాలయంలో హోం శాఖ మంత్రి వి. అనితతో కలిసి మంత్రి నిన్న సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ, జిల్లాలో 90 వేల కోట్ల రూపాయలతో హరిత శక్తి, భారీ ఔషద పరిశ్రమలకు ప్రధానమంత్రి శంఖుస్థాపన చేయనున్నారని తెలిపా-రు.ఈ పరిశ్రమల ఏర్పాటు ద్వారా ఉపాధి అవకాశాలు పెరుగుతాయని మంత్రి తెలియజేశారు.

## హ్యూమన్ మెటానిమో వైరస్ పై కేంద్ర మంత్రి సమీక్ష

హ్యూమన్ మెటానిమో వైరస్-హెచ్ఎంపివిపై ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జె.పి నడ్డా వెల్లడించారు. ఈ మేరకు ప్రత్యేక వీడియో సందేశాన్ని ఆయన సోమవారం విడుదల చేశారు. ఈ వైరస్ కొత్తదేమీ కాదని.. ఎవరూ భయపడాల్సిన అవసరం లేదన్నారు. దేశంలోని ఆరోగ్య వ్యవస్థలు అప్రమత్తంగా ఉన్నాయని చెప్పారు. పరిస్థితులను ఎప్పటికప్పుడు గమనిస్తూ.. ఆరోగ్యపరమైన సవాళ్లపై స్పందించేందుకు సిద్ధంగా ఉన్నామని కేంద్రమంత్రి పేర్కొన్నారు.

## హెచ్ఎంపీవీ కేసులు నమోదైన నేపథ్యంలో అప్రమత్తం

ఇతర రాష్ట్రాల్లోహ్యూమన్ మెటానిమో వైరస్- హెచ్ఎంపీవీ కేసులు నమోదైన నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు.రాష్ట్రంలో వైరస్ వ్యాప్తిపై మంత్రి సత్యకుమార్‌తోపాటు వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో ముఖ్యమంత్రి నిన్న సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా నారా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ, రాష్ట్రంలో హెచ్ఎంపీవీ అను-మానిత కేసులేవీ నమోదు కాలేదని.. ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో 'మాక్‌డ్రిల్' నిర్వహించి.. ఆక్సిజన్ పైపుల పనితీరు ఇతర సదుపాయాలను వినియోగానికి సిద్ధం చేయాలన్నారు. వైరస్ నిర్ధారణకు మూడు వేల పరీక్ష కిట్లను కొనుగోలు చేయాలని, .శానిటైజర్లను అన్ని ఆసుపత్రుల్లో అందుబాటులో ఉంచాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు.

## స్టాక్ మార్కెట్లో భారీ నష్టాలు

గత నెల రోజులలో స్టాక్ మార్కెట్ సూచీ బి ఎస్ ఇ 5000 పాయింట్ల దాకా నష్టపోయింది. నిఫ్టీ సూచీ ఎన్

ఎన్ ఎస్ ఇ కూడా 1500 పాయింట్లు దాకా నష్టపోయింది. మదుపర్లు జాగ్రత్త వహించి పెట్టుబడులు పెట్టాలని ఆర్థిక నిపుణులు సూచిస్తున్నారు. డాలరుతో రూపాయి విలువ 86. 41గా ఉంది. బంగారం విలువ అంతర్జాతీయ విపణిలో 2766 డాలర్లకు చేరుకుంది.

## ఎన్ సి సి రిపబ్లిక్ డే క్యాంపు

భారతదేశ యువత ఎంతో శక్తిమంతులని నావల్ స్టాఫ్ చీఫ్ అడ్మిరల్ దినేష్ కె. త్రిపాఠి అన్నారు. ఢిల్లీలో ఈ రోజు జరిగిన ఎన్‌సిసి రిపబ్లిక్ డే క్యాంప్ 2025ని సందర్శించిన ఆయన మాట్లాడుతూ... యువతే దేశానికి భవిష్యత్ నాయకులని, 2047లో "వికసిత్ భారత్‌లో" కీలక పాత్ర పోషిస్తారని అన్నారు. ఐక్యత, దేశభక్తి, సామాజిక సేవ విలువలు యువతను ఆదర్శ పౌరులుగా తీర్చిదిద్దడంలో సహాయపడతాయన్నారు. యువత జీవితంలో సరైన అవకాశాలను వినియోగించుకోవాలని ఆయన కోరారు.

## సడక్ సురక్ష అభియాన్



విద్యార్థులు రోడ్డు నిబంధనలను పాటించటం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని కేంద్ర రోడ్డు, రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ అన్నారు . ఈ రోజు ముంబై నగరంలో సడక్ సురక్ష అభియాన్ 2025 'సురక్ష రీలోడెడ్' కార్యక్రమంలో కేంద్రమంత్రి మాట్లాడుతూ... విద్యార్థులు తమకే కాకుండా ఇతరులకు కూడా రహదారులను సురక్షితంగా మార్చేందుకు ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని కోరారు. గత సంవత్సరంలో రోడ్డు ప్రమాదాల సంఖ్య పెరిగాయని, కేవలం పాఠశాలల పరిసర ప్రాంతాల్లోనే ఈ ప్రమాదాల కారణంగా 10 వేల మంది ప్రాణాలు కోల్పోయారని చెప్పారు. చిన్న చిన్న ట్రాఫిక్ నిబంధనలకు కూడా పాటించినట్లయితే ఇతరులను రక్షించడంలో సహాయపడతారని ఆయన పేర్కొంటూ...

## బడ్జెట్ పూర్వ సంప్రదింపులు



కేంద్ర ఆర్థిక, కార్పొరేట్ వ్యవహారాల శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ అధ్యక్షతన న్యూఢిల్లీలో ఈరోజు 8వ బడ్జెట్ పూర్వ సంప్రదింపులు కార్మిక సంఘాల ప్రతినిధులతో జరిగింది. 2025-26 కేంద్ర బడ్జెట్ నేపథ్యంలో ఈ సమావేశాలను గత

కొద్ది రోజులుగా నిర్వహిస్తున్నారు. ఈ సమావేశంలో ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి, ఆర్థిక శాఖ, పెట్టుబడులు, పబ్లిక్ అసెట్ మేనేజ్మెంట్ విభాగం, ఆర్థిక వ్యవహారాల విభాగం, కార్మిక మంత్రిత్వ శాఖ, ప్రధాన ఆర్థిక సలహాదారులు పాల్గొన్నారు.

### భారత్ అమెరికా భాగస్వామ్యం

భారత విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్ జైశంకర్ తో అమెరికా జాతీయ భద్రతా సలహాదారు జేక్ సుల్లివన్ ఢిల్లీలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ద్వైపాక్షిక, ప్రాంతీయ, అంతర్జాతీయ సహకారాన్ని పెంపొం- దించుకోవడంపై ఇరువురు చర్చించారు. భారత్-అమెరికా భాగస్వామ్యాన్ని మరింత పటిష్టం చేయడంలో జేక్ సుల్లివన్ అందిస్తున్న వ్యక్తిగత సహకారాన్ని సామాజిక మాధ్యమం వేదికగా జైశంకర్ అభినందించారు

### వికసిత భారత్

ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు పలు రైల్వే అభివృద్ధి ప్రాజెక్టులకు దృశ్యమాధ్యమ విధానంలో శంకు- స్థాపన చేశారు. జమ్మూ కాశ్మీర్, తెలంగాణ, ఒడిశాలలో ప్రారంభించిన ఈ రైల్వే ప్రాజెక్టుల ద్వారా ఆప్రాం- తాల్లో పర్యాటక అభివృద్ధి జరుగుతుందన్నారు. "వికసిత్ భారత్" లక్ష్య సాధనలో రైల్వేల అభివృద్ధి చాలా ముఖ్యమని ఈ సందర్భంగా పేర్కొన్నారు. రైల్వే రంగంలో మౌలిక సదుపాయాలకు ప్రాధాన్యత ఇస్తున్నా- మని, దేశంలోని అన్ని ప్రాంతాలను అనుసంధానించేందుకు కృషి చేస్తున్నామని ఆయన వివరిస్తూ... (వాయిస్ 31 సెకన్లు) అదేవిధంగా తెలంగాణలోని చర్లపల్లి న్యూ టెర్మినల్ స్టేషన్ ను ప్రారంభించారు. తూర్పు కోస్త రైల్వే పరిధిలోని రాయగడ రైల్వే డివిజన్ భవనానికి ఆయన శంకుస్థాపన చేశారు. కాగా రాయగడ రైల్వే డివిజన్ ఒడిశా - ఆంధ్రప్రదేశ్ సమీప ప్రాంతాల అనుసంధానాన్ని మెరుగుపరుస్తుంది.

### మహిళా సాధికారత

షెడ్యూల్డ్ తెగలతో సహా సమాజంలోని అన్ని వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పేర్కొన్నారు. ఈరోజు రాష్ట్రపతి భవన్ లో వివిధ రాష్ట్రాల పంచాయతీరాజ్ సంస్థలకు చెందిన షెడ్యూల్డ్ తెగలకు చెందిన మహిళా ప్రతినిధులను ఉద్దేశించి రాష్ట్రపతి ప్రసంగిస్తూ... మహిళా సాధికారత భారత ప్రజాస్వామ్యానికి వెన్నెముకని అన్నారు. రాజ్యాంగం మహిళలకు సమాన హక్కులు కల్పించిందని రాష్ట్రపతి

### ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన

"ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన" పథకం ద్వారా గృహ వినియోగదారుడే విద్యుత్ ఉత్పత్తిదారుడి- గా మారే అవకాశం ఉందని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా సంయుక్త కలెక్టర్ టి.నిషాంతి తెలిపారు. అధిక ప్రయోజనాలు కలిగిన సూర్య ఘర్ యోజనను సద్వినియోగం చేసుకునేందుకు ప్రజలు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకుని తమకు నచ్చిన వెండర్ల ద్వారా సోలార్ రూఫ్ టాప్ సోలార్ ప్యానల్స్

ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఈపీడీసీఎల్ పరిధిలో విస్తృత ప్రచారం కల్పించి, పీఎం సూర్య ఘర్ యోజనపై అవగాహన సోలార్ వినియోగంపెంచడమే లక్ష్యమన్నారు. ప్రస్తుతం మనం ఉపయోగిస్తున్న విద్యుత్తు తయారీలో 30 శాతం బొగ్గు ఆధారితంగా తయారవుతుందని, పర్యావరణ కాలుష్యాన్ని తగ్గించాలనే సంకల్పంలో భాగంగా ఈ పథకానికి శ్రీకారం చుట్టామన్నారు.





## సఖి నివాస్

మహిళా అభ్యున్నతికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక కార్యక్రమాలు చేపడుతున్నాయి. దేశంలోని గ్రామీణ ప్రాంతాల నుండి పట్టణాలకు ఉపాధి కోసం వలస వస్తున్న వేలాది మంది మహిళలకు సురక్షితమైన వసతి అందించటానికి "సఖి నివాస్" పేరుతో ప్రత్యేక కార్యక్రమాన్ని రూపొందించి అమలు చేస్తున్నాయి. గుంటూరు జిల్లా కలెక్టర్ కార్యాలయం మహిళా ప్రాంగణంలో ఈ సఖి నివాస్ ను ఏర్పాటు చేశారు. రుచికరమైన భోజనం, సౌకర్యవంతంగగా ఫ్యానులతో కూడిన పడకలు, పరిశుభ్రమైన మరుగుదొడ్లతో పాటు మహిళలకు అవసరమైన వైఫై తో సహా సకల సౌకర్యాలతో ఈ వసతి సదుపాయం ఏర్పాటు చేశారు. ఈ వసతి సముదాయాన్ని ఈ నెల 21 న రాష్ట్రమంత్రులు, అధికారులు ప్రారంభించనున్నారు.

## విజయవాడలో జాతీయ వాలీబాల్ టోర్నమెంట్

విజయవాడలో సోమవారం నుంచి జనవరి 10వ తేదీ వరకు జాతీయ వాలీబాల్ టోర్నమెంట్‌ను నిర్వహించనున్నామని రాష్ట్ర పాఠశాల క్రీడా కార్యదర్శి కార్యదర్శి జి భానుమూర్తి రాజు వెల్లడించారు. ఈ క్రీడా పోటీల గురించి విజయవాడలో ఆయన పాత్రికేయులకు వివరించారు.భారత పాఠశాల క్రీడల సమాఖ్య నిర్వహించే 68వ జాతీయ వాలీబాల్ టోర్నమెంట్‌లో 25 జట్లు పాల్గొంటున్నాయని భానుమూర్తి తెలియజేశారు.

## లూయీ బ్రెయిలీ వర్ధంతి



ఫ్రెంచి విద్యావేత్త లూయీ బ్రెయిలీ వర్ధంతి ఈరోజు, 1809 జనవరి 4వ తేదీన ఫ్రాన్స్‌లోని "క్రూవేలో" జన్మించిన బ్రెయిలీ తన పరిశోధనల ద్వారా అంధులకు ప్రత్యేక లిపి సృష్టించి విప్లవాత్మకమైన మార్పుకు నాంది పలికారు. అతి కీలకమైన


అంశాన్ని శోధించి ఎందరో చూపులేని వారికి ఆ రాధ్యుడైన బ్రెయిలీ 1862 జనవరి 6వ తేదీన 43 ఏళ్ళ వయసులో కన్నుమూశారు.ఈ సందర్భంగా అంధుల కోసం ఆయన చేసిన విశిష్ఠ సేవలను ప్రపంచ వ్యా-ప్తంగా ప్రజలు స్మరించుకుంటున్నారు.

## సామాజిక సామరస్యం, దేశభక్తి విలువ-ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్ ఖర్




భారతదేశాన్ని గర్వించదగ్గ దేశంగా మార్చడానికి ప్రజలు, యువత మూల విలువులు అనుసరించాలని ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్ ఖర్ పిలుపునిచ్చారు. ఈ రోజు ఢిల్లీలో ఎన్.సి.సి. రిపబ్లిక్ డే క్యాంప్ 2025 ను ఉపరాష్ట్రపతి ప్రారంభించి ప్రసంగించా-రు. సామాజిక సామరస్యం, దేశభక్తి విలు-వలను అలవరచుకోవడం, పర్యావరణ అవగాహన, స్వావలంబన, పౌర విధులు అనే 5 అంశాలపై దేశ పరివర్తన ఆధారపడి ఉందని ఉపరాష్ట్రపతి పేర్కొన్నారు.

## భారత వైద్య పరిశోధన మండలి




చైనాలో వెలుగు చూసిన హెచ్ఎంపి-వి వైరస్ ను పరీక్షించే ప్రయోగశాలల సంఖ్యను భారత వైద్య పరిశోధన మండలి పెంచుతున్నదని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ  తెలిపింది. గత కొన్ని వారాలుగా చైనాలో హెచ్ఎంపీ వైరస్ వ్యాప్తిని నిశితంగా పరిశీలిస్తున్నామని, సంవత్సరం పొడవునా అప్రమత్తంగా ఉంటామని మం-త్రిత్వ శాఖ పేర్కొంది. ఇదిలా ఉండగా తాజా పరిణామాలపై ఢిల్లీలో జాతీయ ఆరోగ్య సేవల డైరెక్టర్ జనరల్ అధ్యక్షతన జాయింట్ మానిటరింగ్ గ్రూప్ సమావేశాన్ని ఈ రోజు మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా జాతీయ ఆరోగ్య సేవల డైరెక్టర్ జనరల్ డాక్టర్ అతుల్ గోయల్ మాట్లా-డుతూ... ప్రస్తుత పరిస్థితుల్లో ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ప్రజలకు భరోసా ఇచ్చారు. సాధారణ జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఇదిలా ఉండగా, ఈ వైరస్లు ఇప్పటికే భారత్ సహా ప్రపంచ వ్యా-ప్తంగా చలామణిలో ఉన్నాయని జాయింట్ మానిటరింగ్ గ్రూప్ గుర్తించింది.

## సండేస్ ఆన్ సైకిల్



ప్రతి ఒక్కరూ శారీరిక ధృడత్వాన్ని పెంపొందించు-కోవడానికి ప్రాధాన్యత ఇవ్వాలని కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రి డాక్టర్ మన్సుఖ్ మాండవీయ పిలుపునిచ్చారు. ఈ రోజు గుజరాత్ లోని "ఫిట్ ఇండియా" ఉద్యమంలో భాగంగా నిర్వహించిన "సండేస్ ఆన్ సైకిల్" కార్యక్రమం-లో కేంద్రమంత్రి పాల్గొన్నారు. స్థానికులతో కలిసి పోర్ బందర్ లోని ఉప్లేటా ప్రాంతంలో సైకిల్ యాత్ర చేశారు. శారీరిక ధృడత్వాన్ని, సుస్థిరత-ను పెంచేందుకు ఆదివారం సైకిల్ తొక్కడానికి ప్రజలను ప్రోత్సహించడానికి ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని మంత్రి మాండవీయ తెలిపారు. కాగా, సైక్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా, మై భారత్ సహకారంతో గత నెలలో యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ, "సండేస్ ఆన్ సైకిల్" కార్యక్ర-మాన్ని ప్రారంభించింది

## వికసిత భారత్

ఢిల్లీలో భద్రత, ఆరోగ్య సంరక్షణ, అభివృద్ధి కార్యక్రమాల కోసం గత సంవత్సరం కేంద్ర ప్రభుత్వం 75 వేల కోట్ల రూపాయలకు పైగా కేటాయించిందని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వెల్లడించారు. ఈ రోజు ఢిల్లీ - రోహిణిలోని జపనీస్ పార్కులో ఏర్పాటు చేసిన ర్యాలీలో ప్రధానమంత్రి మాట్లాడుతూ.. వికసిత్ భారత్ దేశ రాజధానిగా ఢిల్లీని అభివృద్ధి చేయాలని ఉద్ఘాటించారు. భారతదేశపు గొప్ప వారసత్వాన్ని ప్రతిబింబించే రాజధానిగా ఢిల్లీని మార్చడమే లక్ష్యమని, అదే సమయంలో మారుతున్న ప్రపంచానికి అనుగుణంగా అంతర్జాతీయ సమాజానికి కేంద్రంగా కూడా ఢిల్లీ పని చేస్తుందని నరేంద్ర మోడీ చెప్పారు.

## నమో భారత్ కారిడార్



ఢిల్లీలో 12 వేల 200 కోట్ల రూపాయల విలువైన పలు అభివృద్ధి ప్రాజెక్టులను ఈ రోజు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించి, శంకుస్థాపన చేశారు. సాహిబాబాద్ నుంచి న్యూ అశోక్ నగర్ వరకు సుమారు 4 వేల 600 కోట్ల రూపాయల విలువైన ఢిల్లీ-ఘజియా-బాద్-మీరట్ నమో భారత్ కారిడార్ 13 కిలోమీటర్ల మార్గాన్ని ఆయన ప్రారం-

భించారు. సాహిబాబాద్ ఆర్‌ఆర్టీఎస్ స్టేషన్ నుంచి న్యూ అశోక్ నగర్ ఆర్‌ఆర్టీఎస్ స్టేషన్ వరకు ప్రధానమంత్రి నమో భారత్ రైలులో ప్రయాణించి పాఠశాల విద్యార్థులతో మాట్లాడారు. అనంతరం ఢిల్లీలోని రోహిణిలో కేంద్ర ఆయుర్వేద పరిశోధన సంస్థ (సీఏఆర్ఐ) నూతన అత్యాధునిక భవనానికి నరేంద్ర మోడి శంకుస్థాపన చేశారు.

## జాతీయ పక్షుల దినోత్సవం

జాతీయ పక్షుల దినోత్సవాన్ని ఆదివారం దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్నారు. పక్షుల సంరక్షణలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి, వివిధ పక్షి జాతులు అంతరించిపోకుండా చేపట్టవలసిన చర్యల గురించి ఈ సందర్భంగా అవగాహనా కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ప్రపంచవ్యాప్తంగా 10 వేలకుపైగా పక్షిజాతులు ఉండగా.. నానాటికి మారుతున్న వాతావరణ పరిస్థితులతో పాటు వివిధ కారణాల వల్ల పక్షిజాతులు అంతరించిపోతున్నాయి. ఈ నేపథ్యంలో పక్షుల సంరక్షణ కోసం ప్రజలను కార్యోన్ముఖులను చేసే ఉద్దేశంతో ఏటా జనవరి 5వ తేదీన జాతీయ పక్షుల దినోత్సవం నిర్వహిస్తున్నారు.




## అంతరిక్షంలో జీవం: ఇస్రో

ఇటీవల తిరుపతి జిల్లా శ్రీహరికోటలోని సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రం.. షార్ నుంచి స్పేడెక్స్ ప్రయోగం చేపట్టిన భారత అంతరిక్ష పరిశోధన సంస్థ.. ఇస్రో మరో అద్భుత ఘనత సాధించింది. కంపాక్ట్ రీసెర్చ్ మాడ్యూల్ ఫర్ ఆర్బిటల్ ప్లాంట్ స్టడీస్.. క్రాప్స్ పేరిట పీఎస్ఎల్వీ-సీ 60 వాహకనౌకలో ఇస్రో ఓ పేలోడ్‌ను అం-



తరిక్షంలోకి పంపింది. అందులో 8 అలసంద విత్తనాలను ఉంచింది. ప్రయోగం చేపట్టిన తర్వాత నాలుగు రోజుల్లో అవి మొలకెత్తాయని ఇస్రో వెల్లడించింది. అంతరిక్షంలో జీవం మొలకెత్తింది అని, త్వరలో ఆకులు కూడా వస్తాయని ఎక్స్‌లో ఇస్రో పేర్కొంది.

## 38వ జాతీయ క్రీడల జ్యోతి 'తేజస్విని'

38వ జాతీయ క్రీడల జ్యోతి 'తేజస్విని' ఈ రోజు ఉత్తరాఖండ్ లోని బాగేశ్వర్ కు చేరుకోగా జిల్లా క్రీడా అధికారులు, క్రీడాభిమానులు స్వాగతం పలికారు. ఈ నెలాఖరులో ఉత్తరాఖండ్ తొలిసారిగా ఈ కార్యక్రమానికి ఆతిథ్యమిస్తోంది. ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి 2024 డిసెంబర్ 26న హల్ద్వానీ నుండి క్రీడల టార్చ ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. ఇది 13 జిల్లాల్లోని 99 ప్రదేశాలను సందర్శించి జనవరి 25న డెహ్రాడూన్ చేరుకుంటుంది.

## విద్యా మౌలిక సదుపాయాలకు నిధులు




విద్యా మౌలిక సదుపాయాల పురోగతికి నిధులను పెంచే యోచనలో ప్రభుత్వం ఉందని కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ స్పష్టం చేశారు. ఈ రోజు ఢిల్లీ విశ్వవిద్యాలయంలో "సమర్పణ్ సమరోహ్"ను ప్రారంభించిన సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రధాన్ సశక్తి బేటీ, ఈ-దృష్టి ప్రాజెక్టుల కింద అనాథ, సింగిల్ పేరెంట్ మహిళలతో పాటు అంధ విద్యార్థులకు ల్యాప్ టాప్ లు, టాబ్లెట్లను మంత్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... విద్యార్థుల్లో ఉన్నత విద్యను అభ్యసించడానికి ఢిల్లీ విశ్వవిద్యాలయం కోరుకున్న గమ్యస్థానమని ఉద్ఘాటించారు. రాబోయే సంవత్సరాల్లో విజ్ఞాన ఆధారిత ఆర్థిక వ్యవస్థను అభివృద్ధి చేయడానికి ఈ విశ్వవిద్యాలయం సహాయపడుతుందని ఆయన పేర్కొన్నారు.

## భారత అణు శాస్త్రవేత్త డాక్టర్ రాజగోపాల చిదంబరం

సీనియర్ శాస్త్రవేత్త, భారత అణు కార్యక్రమాన్ని రూపొందించిన కీలక రూపకర్తల్లో ఒకరైన డాక్టర్ రాజగో-

పాల చిదంబరం ఈ రోజు  తెల్లవారుజామున ముంబైలోని ఓ ఆసుపత్రిలో కన్నుమూశారు. 88 సంవత్సరాల ఆయన చాలా రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. భారత అణ్వాయుధ కార్యక్రమాన్ని రూపొందించడంలో డాక్టర్ చిదంబరం కీలక పాత్ర పోషించారు. 1974లో భారతదేశం మొదటి అణు పరీక్ష, అలాగే 1998లో పోఖ్రాన్ -2 పరీక్షలు భారతదేశాన్ని అణు శక్తిగా స్థాపించడంలో ఆయన కీలక పాత్ర పోషించారు. భారత ప్రభుత్వ ప్రిన్సిపల్ సైంటిఫిక్ అడ్వైజర్, భాభా అటామిక్ రీసెర్చ్ సెంటర్ డైరెక్టర్, అటామిక్ ఎనర్జీ కమిషన్ ఛైర్పర్సన్ సహా పలు కీలక శాస్త్రీయ, వ్యూహాత్మక పదవులను ఆయన నిర్వహించారు. 1975లో పద్మశ్రీ, 1999లో పద్మవిభూషణ్ పురస్కారాలతో సత్కరించారు. రాజగోపాల్ చిదంబరం మృతిపట్ల ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సంతాపం వ్యక్తం చేశారు. భారత అణు కార్యక్రమ రూపకర్తల్లో ఈ శాస్త్రవేత్త ఒకరని, ఆయన కృషి రాబోయే తరాలకు స్ఫూర్తిదాయకమని సామాజిక మాధ్యమ వేదికగా నరేంద్రమోదీ పేర్కొన్నారు.



## ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్లు

దేశ పౌరుల భద్రత కోసం అనేక నగరాల్లో సిసి కెమెరాలతో పాటు ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్లను ఏర్పాటు చేశామని కేంద్ర హోం మంత్రి అమిత్ షా అన్నారు. ఈ రోజు ఢిల్లీలోని లక్ష్మీబాయి నగర్ లో వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్ “సుష్మా భవన్”ను ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. భవిష్యత్తులో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సహాయంతో భద్రతా చర్యలను బహుళార్థసాధక ప్రాజెక్టులకు ఉపయోగిస్తామని ఆయన తెలిపారు. జాతీయ సుందర నగరాల మిషన్ కింద సమీప గ్రామాలను నగరాలుగా మారుస్తున్నట్లు అమిత్ షా తెలిపారు.

## గ్రామీణ భారత్ మహోత్సవ్

గ్రామాలను అభివృద్ధి, అవకాశాల శక్తివంతమైన కేంద్రాలుగా మార్చడం ద్వారా గ్రామీణ భారతదేశాన్ని పరిపుష్ఠి  చేయడం తమ లక్ష్యమని ప్రధానమంత్రి నరేంద్ర మోడి పేర్కొన్నారు. న్యూఢిల్లీలోని భారత మండపంలో గ్రామీణ్ భారత్ మహోత్సవ్ ను ఈ రోజు ప్రధానమంత్రి ప్రారంభించి ప్రసంగించారు. తమ ప్రభుత్వ ఉద్దేశాలు, విధానాలు, నిర్ణయాలు గ్రామీణ భారతాన్ని కొత్త శక్తితో నింపుతున్నాయని అన్నారు. గ్రామీణ ప్రాంతాలు స్వయం సమృద్ధి సాధించేందుకు ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి కింద రైతులకు ఇప్పటివరకు 3 లక్షల కోట్ల  రూపాయల ఆర్థిక సాయం అందించామని తెలిపారు. లక్షలాది గ్రామాల్లోని

ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీరు చేరుతోందని ప్రధానమంత్రి పేర్కొన్నారు.

## రెండు రాష్ట్రాలలో పరిపాలన తెలుగులోనే సాగాలి

రెండు రాష్ట్రాలలో పరిపాలన తెలుగులోనే సాగాలని పూర్వ ఉప రాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు ఆకాంక్షించారు. రాజమహేంద్రవరంలో రెండు రోజుల పాటు సాగే ప్రపంచ తెలుగు మహాసభలలో ఆయన ఈ రోజు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ప్రభుత్వ ఉత్తర్వులు ప్రభుత్వ ఆదేశాలు తెలుగులోనే ఉండాలని కోరారు. అదే విధంగా తెలుగు రాష్ట్రాలలో ఉన్న న్యాయస్థానాలలో కార్యకలాపాలు తెలుగులో సాగాలని అన్నారు. తెలుగుని అన్ని రంగాలలో అమలు చేస్తేనే భాష ప్రాముఖ్యత మరింత పెరుగుతుందని వెంకయ్య నాయుడు పేర్కొన్నారు.

## విశాఖ కేంద్రంగా డేటా సిటీ ఏర్పాటు

విశాఖ కేంద్రంగా డేటా సిటీని ఏర్పాటు చేస్తామని రాష్ట్ర ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఎలక్ట్రానిక్స్, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ప్రకటించారు. స్వర్ణాంధ్ర విజన్ లో భాగంగా ఆంధ్రప్రదేశ్ ని డిజిటల్ హబ్ గా మార్చేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. విశాఖపట్టణంలో ఈ రోజు నిర్వహించిన ఏపీ డిజిటల్ టెక్నాలజీ సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, రాష్ట్ర పునర్నిర్మాణంలో ఐటీరంగం కీలకపాత్ర పోషిస్తుందని వెల్లడించారు. నేషనల్ ఇన్స్టిట్యూషనల్ ర్యాంకింగ్ ఫ్రేమ్ వర్క్ లో ఆంధ్రప్రదేశ్ ప్రస్తుతం 9వ స్థానంలో ఉందని ఇది మూడో స్థానానికి చేరుకోవడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని నారా లోకేష్ అన్నారు

## 2 లక్షల కోట్ల రూపాయలకు అభివృద్ధి పనులకు శ్రీకారం

2 లక్షల కోట్ల రూపాయలకు అభివృద్ధి పనులు విశాఖ జిల్లా పర్యటనలో సుమారు 2 లక్షల కోట్ల రూపాయలకు పైగా విలువైన అభివృద్ధి కార్యక్రమాలకు కొద్ది సేపటి క్రితం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దృశ్య మాధ్యమం ద్వారా శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. అనకాపల్లి జిల్లాలోని పూడిమడకలోని ఒక లక్షా 85 వేల కోట్ల రూపాయలతో దేశంలోనే మొట్టమొదటి జాతీయ గ్రీన్ హైడ్రోజన్ కేంద్రానికి, ఒక వెయ్యి 876 కోట్ల రూపాయలతో నక్కపల్లి వద్ద నిర్మించే బల్క్ డ్రగ్ పార్క్ కు, 244 కోట్ల రూపాయలతో పాడేరు బైపాస్ కి, అలాగే 149 కోట్ల రూపాయలతో విశాఖలోని దక్షిణ కోస్తా రైల్వే ప్రధాన కార్యాలయానికి శంకుస్థాపనలు చేశారు. అలాగే, 154 కోట్ల రూపాయలతో గంగవరం పోర్టుకి, సంబంధించిన రైల్వే ట్రాక్ ని ప్రారంభించారు. 302 కోట్ల రూపాయలతో దువ్వాడ సింహాచలం నార్త్ 3, 4 ట్రాక్ ల నిర్మాణానికి, 159 కోట్ల రూపాయలతో విశాఖ గోపాలపట్నం 3, 4వ ట్రాక్ ల నిర్మాణానికి ప్రధానమంత్రి శ్రీకారం చుట్టారు. అదే విధంగా, గుంటూరు-బీబీనగర్, గుత్తి-పెండేకల్లు రైల్వే లైన్ల డబులింగ్ వంటి పనులకు ప్రధానమంత్రి శంకుస్థాపన చేశారు. అదే విధంగా 16వ నంబరు జాతీయ రహదారిలో చిలకలూరిపేట 6 లైన్ల బైపాస్‌ను జాతికి అంకితం చేయడంతో పాటు పలు జాతీయ రహదార్లు, రైల్వేలైన్లను వర్చువల్‌గా ప్రారంభించారు.



## చెమట చుక్కలకు తర్ఫీదు పేరిట సింగరేణి యాజమాన్యం కొత్త పథకానికి రూపకల్పన

సింగరేణి విస్తరించి ఉన్న కోల్ బెల్ట్ ప్రాంతంలోని సింగరేణి ఉద్యోగుల పిల్లలు, స్థానిక యువతకు దేశ, విదేశాల్లో ఉన్నత విద్య, ఉపాధి అవకాశాలపై అవగాహన కల్పించి వారిని ఉన్నత స్థానాల్లో నిలిపేలా ప్రోత్సహించేందుకు వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ఆదేశాల మేరకు “చెమట చుక్కలకు తర్ఫీదు” పేరిట సింగరేణి యాజమాన్యం కొత్త పథకానికి రూపకల్పన చేసింది. ఈ పథకానికి సంబంధించిన లోగోను రాష్ట్ర సచివాలయం ఎదుట ఉన్న రాజీవ్ గాంధీ విగ్రహ ప్రాంగణంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు కేశవరావు, షబ్బీర్ అలీ, సింగరేణి సీఎండీ  ఎన్ బలరామ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బలరామ్ మాట్లాడుతూ.. సింగరేణి కార్మికుల పిల్లలు కేవలం కార్మికులుగానో లేదా ఇతర చిన్న ఉద్యోగాలకే పరిమితం కాకుండా అంతర్జాతీయ స్థాయిలో ఎదిగేందుకు ఉన్న అవకాశాలపై వర్క్‌షాప్ లు, సెమినార్లు, కెరీర్ గైడెన్స్ వంటి కార్యక్రమాలను నిపుణులతో సహకారంతో సింగరేణి ప్రాంతంలో ఏర్పాటు చేస్తామన్నారు.

## ఇస్రో నూతన చైర్మన్ గా నారాయణన్




భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) నూతన చైర్మన్‌గా వి.నారాయణన్ ని కేంద్ర ప్రభుత్వం నియమించింది. ఆయన నియామకాన్ని కేబినెట్ నియామకాల కమిటీ ఈ రోజు ఒక ప్రకటనలో తెలిపింది. ప్రస్తుత ఇస్రో చైర్మన్ ఎస్ సోమనాథ్ పదవీ కాలం త్వరలో ముగుస్తున్న నేపథ్యంలో ఈ నెల 14న నారాయణన్ బాధ్యతలు స్వీకరించనున్నారని అధికార వర్గాలు తెలిపాయి. ఆయన రెండేళ్లపాటు ఆయన ఈ పదవీలో ఉంటారు. కాగా నారాయణన్ ఇస్రో చైర్మన్‌గా వ్యవహరించడంతో పాటు స్పేస్ కమిషన్ చైర్మన్‌గాను వ్యవహరిస్తారని అధికార వర్గాలు తెలిపాయి. భారత అంతరిక్ష రంగంలో నారాయణన్‌కు దాదాపు 40 ఏళ్ల అనుభవం ఉంది. ఇదిలా ఉండగా ఆయన మార్గదర్శకత్వంలో జిఎస్ఎల్వి ఎంకె 3లోని కీలక భాగమైన సి 25ను నిపుణుల బృందం విజయవంతంగా అభివృద్ధి చేసింది.1984లో ఇస్రోలో అడుగుపెట్టిన ఆయన వివిధ హోదాల్లో బాధ్యతలను చేపట్టారు.

## జీవిత ఖైదు

కోల్ కతాలోని ఆర్జికర్ వైద్య కళాశాలకు చెందిన జూనియర్ డాక్టర్ హత్యాచారం కేసులో సంజయ్ రాయ్ కు సీల్దా కోర్టు ఈరోజు జీవిత ఖైదు శిక్షను విధించింది. అలాగే బాధిత కుటుంబానికి 17 లక్షల రూపాయల పరిహారం చెల్లించాలని పశ్చిమ బెంగాల్ ప్రభుత్వాన్ని ఆదేశించింది. దర్యాప్తు సంస్థ సిబిఐ సమర్పించిన ఆధారాలు ఈ సంఘటనలో సంజయ్ రాయ్ దోషి అని రుజువు చేస్తున్నాయని జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ తెలిపారు. కాగా 2024 ఆగస్టు 10న కోల్ కతా పోలీసులు సంజయ్ రాయ్ ను అరెస్టు చేశారు. తరువాత ఈ కేసును సిబిఐకి అప్పగించడంతో సంజయ్ రాయ్ పై సిబిఐ చార్జిషీట్ దాఖలు చేసింది.

## బర్డ్ వాచ్ ఫెస్టివల్

ఆసిఫాబాద్ జిల్లాలోని కాగజ్ నగర్, పెంచికలపేట, బెజ్జూర్, సిర్పూర్ టి మండలాల్లో మూడు రోజులపాటు అటవీశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన పక్షుల సందడి బర్డ్ వాచ్ ఫెస్టివల్లో పాల్గొన్న వారికి ఈరోజు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. జిల్లా అటవీశాఖ అధికారి నీరజ్ కుమార్, కాగజ్ నగర్ డివిజనల్ అధికారి

సుఖదేవ్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. దేశంలోని వివిధ ప్రాంతాల నుండి వలస వచ్చిన 100కు పైగా పక్షి జాతులను వీక్షించేందుకు ఉమ్మడి జిల్లాతో పాటు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు చెందిన పక్షి ప్రేమి-కులు హాజరయ్యారు. మూడు రోజుల పాటు నిర్వహించిన ఈ ఉత్సవాలు నిన్న ముగిశాయి. మంచిర్యాల జిల్లాలోని కవ్వాల్ టైగర్ జోన్ లో రెండు రోజుల పాటు నిర్వహించిన బర్డ్ వాచ్ కార్యక్రమంలో వివిధ జిల్లాలకు చెందిన ప్రకృతి ప్రేమికులు పాల్గొన్నారని జన్నారం రేంజ్ అటవీశాఖ అధికారి సుష్మా రావు ఒక ప్రకటనలో తెలిపారు.

## విద్యాసంస్థల భవన నిర్మాణ పనులు

విద్యాసంస్థల భవన నిర్మాణ పనులను నాసిరకంగా చేపడితే కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకుంటామని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజ నర్సింహ హెచ్చరించారు. నిన్న సంగారెడ్డి జిల్లాలో అందోల్ నియో-జకవర్గంలో వివిధ విద్యా సంస్థల్లో చేపడుతున్న అభివృద్ధి పనులను మంత్రి ఆకస్మికంగా తనిఖీ చేశారు. మహిళా పాలిటెక్నిక్ కళాశాల, వెటర్నరీ కళాశాల, కొత్తగా నర్సింగ్ కాలేజీ భవనం, హాస్టల్, హాస్పిటల్ అందుబాటులోకి తీసుకువచ్చి.. మహిళా విద్యా కేంద్రంగా ఆందోల్ నియోజకవర్గాన్ని తీర్చిదిద్దుతున్నట్లు మంత్రి చెప్పారు. పుల్కల్ మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయ, పుల్కల్, అందోల్ మం-డలాల్లోని ఆదర్శ పాఠశాలలు , గురుకుల పాఠశాలలు, పాలిటెక్నిక్ కళాశాల, నర్సింగ్ కాలేజీలను సంద-ర్శించారు.

## కోర్టులు-మీడియా పరస్పర సహకారం, సమన్వయంతో పని చేయాలి

దేశంలోని న్యాయ స్థానాలలో కృత్రిమ మేధ- ఏఐ ప్రయోజనాలపై విశ్లేషణ అవసరమని సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ కురియన్ జోసెఫ్ పేర్కొన్నారు. విశాఖపట్నంలో ఆదివారం నిర్వహించిన ప్రాంతీయ న్యాయ సదస్సులో ' 'జ్యుడీషియరీ అండ్ మీడియా, అడ్వాన్సింగ్ జ్యుడీషియల్ గవర్నెన్స్ త్రూ ఎమెర్జింగ్ అండ్ ఫ్యూచర్ టెక్నాలజీస్' అనే అంశంపై పలువురు న్యాయమూర్తులు, విశ్రాంత న్యాయ-మూర్తులు మాట్లాడారు. ఈ సందర్భంగా జస్టిస్ కురియన్ జోసెఫ్ మాట్లాడుతూ, సమాచార మాధ్యమా-లు అందించే సమాచారం విశ్వసనీయతను కలిగి ఉండాలని అన్నారు. కోర్టులు-మీడియా పరస్పర సహకారం, సమన్వయంతో పని చేయాలి. జవాబుదారీతనంతో కూడిన పనితీరును ప్రదర్శిస్తూ, బాధ్యతా-యుతమైన పాత్ర పోషించాలని తెలిపారు.

## ఖోఖో భారత జట్లకు శాప్ తరపున అభినందనలు

ఖోఖో పురుషుల, మహిళల ప్రపంచకప్‌లో భారత జట్లు విజేతగా నిలవడం గర్వించదగ్గ విషయమని రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ ఛైర్మన్ అనిమిని రవినాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా మహిళల విభాగంలో 23 దేశాల జట్లు, పురుషుల విభాగంలో 19 దేశాల జట్లు తలపడగా భారత జట్లు అద్భుత ప్రతిభను కనబరిచారని చెప్పారు. ఈ సందర్భంగా భారత జట్లకు శాప్ తరపున అభినందనలు తెలియజేశారు. ముఖ్యంగా భారత పురుషుల జట్టులో రాష్ట్రం నుంచి ప్రాతినిధ్యం వహించిన ప్రకాశం జిల్లా క్రీడాకారుడు పి.శివారెడ్డికి ఆయన ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

# బ్రహ్మాఖండం

డా.పోచనపెద్ది వెంకట మురళీ కృష్ణ



వేదవ్యాస మహర్షి రచించిన అష్టాదశ పురాణాలలో స్కాంద పురాణం ఒకటి. ఎనభైఎనిమిది వేల ఒక వంద శ్లోకములతో కూడిన ఈ పురాణం పురాణాలలోకెల్లా అతి పెద్దది.
ఈ పురాణం మహేశ్వర, వైష్ణవ, బ్రహ్మ, కాశీ, అవంత్య, నగర మరియు ప్రభాస అనే ఏడు (7) ఖండాలుగా విభజింపబడింది. అందులో మూడవ భాగమైన 'బ్రహ్మ ఖండం' మూడు ఉపఖండాలుగా విభజింపబడింది.
ఇదివరలో మన చైతన్యం సంకల్పబలం పత్రికా పాఠకులకు 'కాశీ ఖండం' అందించిన ప్రముఖ రచయిత శ్రీ పోచనపెద్ది వేంకట మురళీకృష్ణ గారు ఇప్పుడు 'బ్రహ్మాఖండం' సమర్పిస్తున్నారు.
పాఠకులు ఈ పురాణ పఠన సదవకాశాన్ని వినియోగించుకుని ఆ పరమేశ్వరుని కృపకు పాత్రులు కాగలరని ఆశిస్తున్నాము.


-ఎడిటర్

16. 17.వ. అధ్యాయాలు

అగస్త్య తీర్థ ప్రశంస.

హనుమత్కుండంలో స్నానం చేసాక, అగస్త్య తీర్థాన్ని సేవించాలి. ఈ తీర్థాన్ని అగస్త్యుడు స్వయంగా నిర్మించారు. పూర్వం మేరు, వింధ్య పర్వతాలకు కలహం వచ్చి,వింధ్య పర్వతం పైకి పెరిగి పోయింది. లోకాలకు అడ్డంకుగా మారింది. ఆ సమయంలో పార్వతి పరమేశ్వరుల వివాహం జరుగుతోంది. పరమేశ్వరుడు అగస్త్యుని పిలిచి, వింధ్య పర్వతాన్ని నిగ్రహించమని ఆజ్ఞాపించాడు. " పరమేశ్వర ! నిన్ను పెళ్ళి కుమారునిగా చూడాలని కోరికగా

ఉంది. "అని అగస్త్యుడు ప్రార్థించాడు. " అగస్త్యా! పార్వతి సహితంగా వేదారణ్యంలో నేను కనబడతాను" అని అగస్త్యుని అనునయించి పరమేశ్వరుడు పంపించాడు.




అగస్త్యుడు వింధ్య పర్వతాన్ని నిగ్రహించి, ఆ పర్వతాన్ని దాటి, దక్షిణ దిక్కుకి వెళ్లాడు. గంధ మాదన పర్వతాన్ని చేరుకొని, లోపాముద్రతో కలిసి అక్కడ ఉన్నాడు.తన పేరుతో ఒక తీర్థాన్ని ఏర్పాటు చేసాడు. లోపాముద్రతో కూడి అగస్త్యుడు ఇక్కడే ఉన్నాడు. ఇక్కడ స్నానం చేసిన వారికి పునర్జన్మ ఉండదు. సుదీర్ఘతమసుని కుమారుడు కక్షీవంతుడు. అతని భార్య మనోరమ . కక్షీవంతుని వృత్తాంతం పుణ్య ప్రదమైనది, పాప నాశనకరము.

పూర్వం "దీర్ఘతముడు" అను మునీశ్వరుడు ఉండే వాడు. అతని కుమారుడు కక్షీవంతుడు.అతడు వేద విద్యాభ్యాసానికి గురుకులంలో చేరాడు. అతడు నాలుగు వేదాలు, వేదాంగాలు, పురాణాలు, ఇతిహాసాలు, ఉపనిషత్తులు,మొదలైనవి అరవై సంవత్సరాలు చదివాడు . " గువర్యా! నేను ఇంటికి వెడతాను. అనుజ్ఞ ఇవ్వండి." అని గురుపైన ఉదంక మహర్షిని అడిగాడు. " కక్షీవంత! నీవు ఇంటికి వెళ్ళడానికి అనుజ్ఞ ఇస్తున్నాను. గంధమాదన పర్వతానికి వెళ్ళు. అక్కడ అగస్త్య మహర్షిచే నిర్మించబడిన అగస్త్య తీర్థం ఉంది. అక్కడ నీవు మూడు సంవత్సరాలు తపస్సు చేయి. నాలుగవ సంవత్సరంలో అగస్త్య తీర్థంనుండి తెల్లని ఏనుగు బయటికి వస్తుంది. దానికి నాలుగు కోరలు ఉంటాయి. నీవు అగస్త్యతీర్థంలో స్నానం చేసి ఆ ఏనుగును ఎక్కు. ఆ ఏనుగుపై నీవు స్వనయుని నగరానికి వెళ్ళు. ఆయన కూతురు మనోరమ ఒక ప్రజ్ఞ చేసింది."

" నాలుగు కోరలు గల తెల్లని ఏనుగుపై ఎక్కివచ్చిన వాడే నా భర్త అవుతాడు " అని చెప్పింది. అందువలన స్వనయునుడు తన కూతురునకు వరుడు ఎలా లభిస్తాడా? అని విచారిస్తున్నాడు .ఒక రోజున నారదుడు అక్కడికి వచ్చి " నీ కూతురుకు తగిన భర్త కక్షీవంతుడు . అతడు నీ కుమార్తె కోరిన విధంగా తెల్ల ఏనుగును ఎక్కి వస్తాడు" అని చెప్పాడు. నీవు వెంటనే అగస్థ్య తీర్థానికి వెళ్ళు" అని గురువు ఉదంక మహర్షి చెప్పాడు.

కక్షీవంతుడు అగస్త్య తీర్థంలో మూడు సంవత్సరాలు తపస్సు చేసి, చివరి రోజున రాత్రి నిద్రపోయాడు. తెల్లవారురఝామున పెద్ద శబ్దం వినబడింది. స్వనయునుడు అను రాజు వేటాడడానికి అక్కడికి వచ్చాడు. వేటాడి అలసిపోయి అగస్త్య తీర్థంలో విశ్రాంతి తీసుకొందుకు వచ్చాడు. కక్షీవంతుడు ఉదయాన్నే సంధ్యావందనం పూర్తి చేసుకొని అగస్త్య తీర్థనుండి బయటికి వచ్చాడు. వెంటనే అగస్థ్య తీర్థంనుండి తెల్లని ఏనుగు వచ్చింది. కక్షీవంతుడు స్నానం చేసి ఆ ఏనుగును ఎక్కాడు.స్వనయుని నగరానికి బయలు దేరాడు.

స్వనయుడు కక్షీవంతుని చూసి ఎదురు వచ్చి " నీవు ఎవరి కుమారుడవు? నీ పేరు ఏమిటి? నీవు ఎక్కడికి వెడతావు? " అని అడిగాడు. " రాజా! నేను దీర్ఘతమిని కుమారుడను. నా పేరు కక్షీవంతుడు. స్వనయుని రాజ్యానికి వెడుతున్నాను. ఆయన కుమార్తె అయిన మనోరమను వివాహం చేసుకోవడానికి వెడుతున్నాను" అని కక్షీవుడు చెప్పాడు . "ఓ తపోధనా ! ఆ స్వనయుడను నేనే. నా కుమార్తె మనోరమను స్వీకరించు. "

అని పలికాడు. " రాజా! నా తండ్రి దీర్ఘతముడు వేదారణ్యంలో తపస్సు చేసుకుంటున్నాడు. ఆయన దగ్గరకు బ్రాహ్మణులను పంపించు" అని కక్షీవుడు కోరగానే రాజు " సుదర్శనుడు" అను బ్రాహ్మణుని పంపించాడు. సుదర్శనుడు దీర్ఘతముని చూచి కుశల ప్రశ్నలు అయ్యాక, విశ్రాంతి తీసుకొని " మునీశ్వరా! స్వనయుడు అను రాజు నా ద్వారా మీకు ఈ విన్నపం చేస్తున్నారు." మీ కుమారుడైన కక్షీవుడు అగస్త్య తీర్థాన్ని సేవించి వస్తున్న సమయంలో ఆయన వైదిక ఆచారాన్ని , శాస్త్ర పరిజ్ఞానాన్ని చూసి, "నా కుమార్తెను అతనికి ఇచ్చి వివాహం చేయాలని నిర్ణయించాము.మా రాజుగారి కోరిక అనుమతించమని " సుదర్శనుడు విన్నవించాడు . " మేము వివాహానికి అంగీకరించి, గంధ మాదన పర్వతానికి వస్తాము. ఈ వివాహము మాకు అంగీకారమే" అని దీర్ఘతముడు స్వనయునుకి కబురు పంపించాడు.దీర్ఘతముడు అగస్త్య తీర్థం చేరుకున్నాడు. కుమారుని కౌగలించుకొని వేదాలు చదివావా? శాస్త్రాలు చదివావా? అని అడిగాడు. కక్షీవుడు తాను చదివిన చదువుగురించి చెప్పాడు.

" తన గురువైన ఉదంకుని ఆజ్ఞతో ఇక్కడకు వచ్చి ,స్వనయుని కూతురును వివాహం చేసుకుంటున్నాను. స్వనయుడు స్వయంగా వచ్చి ,తన కూతురును ఇస్తానని ఆహ్వానించాడు, నా కోరిక ప్రకారం నిన్ను ఆహ్వానించారని" కక్షీవుడు తండ్రికి చెప్పాడు. పురోహితుడైన సుదర్శనుడు స్వనయునుకి దీర్ఘతముడు వచ్చాడని విన్న వించాడు. స్వనయుడు దీర్ఘతముని సత్కరించాడు. ఇంతలో ఉదంక ఋషి అక్కడకు వచ్చాడు. ఉదంకునికి కక్షీవుడు నమస్కరించాడు. గురువు ఆశీర్వదించాడు. రాజు ఉదంకునికి నమస్కరించాడు. ఉదంకుడు, దీర్ఘతముడు పరస్పరం అనేక కధలను చెప్పుకున్నారు. " రేపు మంచి రోజు . పాణిగ్రహణానికి ఏర్పాటు చేయమని దీర్ఘ తముడు ఆదేశించాడు.

" కన్యను వివాహ వేదికకు తీసుకు రమ్మని. " పెద్దలు ఆదేశించారు. నూరుమంది వృద్ధులు మధురానగరం వెళ్ళి, పెళ్ళికూతురును తీసుకు వచ్చారు. కక్షీవుడు నాలుగు దంతాలు ఉన్న తెల్ల ఏనుగును ఎక్కి వివాహ మండపానికి వచ్చాడు. తండ్రి, గురువు వచ్చారు. కక్షీవుని చూసి రాజపురోహితుడు ఎదురు వచ్చాడు. కన్యలు ఎదురువచ్చి నీరాజనం ఇచ్చారు.. వరుడు వివాహ వేదిక అలంకరించాడు. వధువు మనోరమ చంపకమాలను వరుని మెడలో వేసింది. కక్షీవుడు వధువు మెడలో పుష్పమాల వేసాడు. ఉదంకుడు అగ్ని ని ప్రతిష్ఠించి, లాజహోమం చేయించాడు. వధూవరులచే పాణిగ్రహణం చేయించాడు. మూడులక్షల బ్రాహ్మణులకి భోజనాలు పెట్టారు. తాంబూలాదులతో , గౌరవించారు. అందరు ఆనందంగా తమ గృహాలకు చేరుకున్నారు.

ఆ ఏనుగు అగస్త్య తీర్థం చేరుకున్నాక మాయమై పోయింది. దీర్ఘతముడు కొడుకులచేత , కోడల చేత అగస్త్య తీర్థంలో స్నానం చేయించాడు. తరువాత వేదారణ్యానికి ప్రయాణమయ్యాడు. స్వనయుడు తన కూతురుకు స్త్రీ ధనంగా లక్ష బంగారు నాణెములు, వేయి ఆవులు, దాసదాసీ జనాలు, ఐదువందల గ్రామాలు ఇచ్చాడు. వేదాటవీ నాధునికి పూజాదికాలు నిర్వహించి, ఆశ్రమానికి చేరుకున్నారు.

ఈ కథను విన్నా, చదివినా కీర్తించినా ఆయుష్, సౌభాగ్యం, ఇహపర లోకాలలో సుఖం లభిస్తుంది.

స్కాందపురాణం లోని బ్రహ్మ ఖండంలో సేతు మాహాత్మ్యంలో అగస్త్య తీర్థ ప్రశంస అను పదహారు, పదిహేడవ అధ్యాయాలు సమాప్తం.

# జ్యోతిర్లింగ యాత్ర



**తొమ్మిదవది (9) శ్రీ విశ్వేశ్వర జ్యోతిర్లింగం**

**డా॥కె.రామానందం**

**సానందమానంద వనే వసంతం ఆనందకందం హత పాప బృందమ్!**
**వారణాసీ నాథ మనాథనాథమ్ శ్రీవిశ్వనాథం శరణం ప్రపద్యే!! ఆనం-**

దవనమనే పేరుగల కాశీ క్షేత్రమున ఆనందంగా నివశించువాడు, ఆనంద స్వరూపుడు, భక్తుల పాపాలను హరించేవాడు. వరుణ, అసి అనే నదుల మధ్యగల వారణాసి పురమునకు ప్రభువు, అనాథనాథుడు అయిన శ్రీ విశ్వనాథుని శరణు పొందుతున్నాను.



ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రాలలో కాశీ క్షేత్రం ప్రసిద్ధమైనది. ఈ నగరానికి ప్రళయ కాలంలో కూడా ఎటువంటి నష్టం వాటిల్లదు. ఎందుకంటే ఆ సమయంలో పరమశివుడు తన నివాస భూమియైన ఈ నగరాన్ని తన త్రిశూలంపై ధరిస్తాడు. సృష్టి కాలం రాగానే మరల యథా స్థానంలో ఉంచుతాడు. అందుకే కాశీని సృష్టికి తొలి యాత్రాస్థలిగా పేర్కొన్నారు. ఈ క్షేత్రంలో ప్రాణాలను వదిలిపెట్టిన ఏ ప్రాణికైనా మోక్షం తథ్యం. ఎందుకంటే ఇక్కడ చనిపోయిన జీవి చెవిలో కాశీ నగర క్షేత్ర పాలకుడు శ్రీరామ తారక మంత్రాన్ని ఉపదేశిస్తుంటాడు. ఇంతటి పుణ్యనగరం కాబట్టే విష్ణు భగవానుడు ఇక్కడ తపస్సు చేశాడు. ఈ పుణ్యనగర దర్శనం పుణ్యప్రదం.

పరమేశ్వరుని పట్టణం విజ్ఞాన వికాసాలకు నిలయం. జ్ఞాన జ్యోతికి ఆవాసం. ఆధ్యాత్మికపరమైన చింతనకు నెలవు. జీవులకు ముక్తినొసగే పావనధామం. గంగానదితో పునీతమయ్యే 64 స్థాన ఘట్టములతో ఉన్న నగరం. ఈ క్షేత్రం ముక్కోటి దేవతల పాదధూళితో పునీతమైన భూమి. ఈ పురాతన క్షేత్ర నగర యాత్ర ప్రతి భారతీయుడు జీవితంలో ఒక్కసారైనా చేయవలసిన పవిత్రయాత్ర. కాశీకి వెళ్ళి విశ్వేశ్వర జ్యోతిర్లింగాన్ని, అన్నపూర్ణదేవిని, విశాలాక్షి అమ్మవార్లను దర్శించుకోలేరు. పూర్వజన్మలో ఎన్నెన్నో ఆలయాలను దర్శించుకుని, పూజించిన వారికే ఈ జన్మలో కాశీ తలుపులు తెరుచుకుంటాయి` అని చెబుతోంది శివపురాణం. ఏడు ముక్తి స్థలాలలో ఒకటిగా కీర్తింపబడుతున్న కాశీ క్షేత్రంలో 9వ జ్యోతిర్లింగంగా శ్రీ విశ్వేశ్వరుడు కొలువై భక్తులను అలరిస్తున్నాడు.

'కాశీ' అనే పేరుకు 'కాంతినిచ్చే స్థలం' అని అర్థం. జగద్గురు ఆదిశంకరాచార్య. తులసీదాసు, కబీరు, గౌతమ బుద్ధుడు దర్శించిన పుణ్యధామం ఇది.



ఈ పురాతన క్షేత్రానికి 4,000 సం॥ముల పైన చరిత్ర ఉంది. ఇక్కడ గంగానదికి ఉత్తరంగా వరుణానది. దక్షిణాన అసి నది సంఘమిస్తున్నాయి. ఈ రెండిరటికీ మధ్య నున్న నగరమవడం వరణాGఅసిR వారణాసిగా ఈ స్థలం పిలవబడుతున్నది. ఈ క్షేత్రానికి ఎన్నెన్నో పేర్లు ఉన్నాయి. ఆదిదంపతులకు ఆనందాన్ని పంచి ఇచ్చే క్షేత్రం కనుక ఆనందకాననము అంటారు. అలాగే మహాదేవుడు స్మశానంలో నివశిస్తాడు కనుక మహాస్మశానం అని కూడా అంటారు. రుద్రుడు అహోరాత్రులు అక్కడే ఉంటాడు కనుక రుద్రవాసము అంటారు. సమస్త దిక్కులు, పర్వతములు, సముద్రములు, నదులు చుట్టబడియున్న భూవలయం సమస్తం నశించిపోయినా పార్వతీ పరమేశ్వరులు విశ్రాంతిగా సుఖంగా ఉండటానికి కాశీ క్షేత్రం ఒక్కటే నశించకుండా శాశ్వతమై లభించింది. అందువల్లనే కాశీ క్షేత్రం నిత్యప్రకాశి అయ్యింది. కాశతే ఇతి కాశీ.... కల్పాంత వేళల కూడా ఇది ప్రకాశిస్తుంది కనుక ఇది కాశీ.

కాశీ అంటేనే మన మదిలో మెదిలేది గంగ. గీతలో భగవానుడు ''స్రోతసామస్మి జాహ్నవీ'' అలా గంగను తన స్వరూపంగా వక్కాణించాడు. గంగ విష్ణు పాదం నుంచి ఉద్భవించింది కనుక విష్ణు పది అన్న నామం కలిగింది. స్వర్గ మర్త్య, పాతాళాలనే మూడు లోకాలలో ప్రవహిస్తుంది కాబట్టి త్రిపథగామిని అని కూడా ప్రసిద్ధి పొందింది.

ఇక్ష్వాకు వంశ నగర మహారాజు ఔర్వ మహర్షి గురుత్వంలో 99 అశ్వమేధ యాగాలు చేశాడు. నూరో అశ్వమేధ యాగం కోసం యాగశ్వాన్ని విడిచిపెట్టగా, ఇంద్రుడు ఆ గుర్రాన్ని అపహరించి నాగలోకంలో తపోనిరతుడైన కపిల మహర్షి ఆశ్రమంలో బంధించి వెళ్ళాడు. సగరుని ద్వితీయ భార్య సుమతి అనే భార్య యందు 60,000 కుమారులున్నారు. వారికి యాగశ్వం భూమిపై కానరాక పాతాళ లోకం చేరి కపిలుని ఆశ్రమంలో ఈశాన్య దిక్కున అశ్వాన్ని చూశారు. కపిల మహర్షి పై దాడి చేశారు. కపిలుడు కోపంతో కళ్ళు తెరిచాడు, అంతే ఆ ముని కంటి జ్వాలలో వారంతా బూడిద కుప్పలుగా మారిపోయారు.

దీలీప మహారాజు పుత్రులలో ఒకడైన భగీరథుడు తన జీవితాన్నంతా తపస్సుకు అర్పించి, తన పూర్వీకులైన సగర పుత్రులకు ఉత్తమ లోకాలు ప్రసాదించుటకు గంగమ్మను నింగి నుంచి నేల మీదకు పరమశివుని సహాయంతో శివుని జటాజూటంలో లీలగా లయించి ఇమిడిపోయింది గంగ. భగీరథుని కోరిక మన్నించి తన జటాజూటంలోని ఒక జడ నుంచి ధారపాతంగా గంగను భూమిపై ప్రవహింపజేసి, పాతాళ లోకంలోని సగర పుత్రుల భస్మరాశులపై గంగ పయనింపజేసి, వారిని తరింప చేశాడు. గంగను ధరించిన శివుడు గంగాధరుడైనాడు. గంగకు 'హరిమౌళి విహారిణి' అని పేరు కలిగింది. హిమాలయాలలోని గంగోత్రి నుండి గంగా సాగరం వరకు సాగే గంగ సుమారు 2545 కిలోమీటర్ల ప్రయాణించి గంగ సాగరాన్ని చేరుకుంటుంది.

హరిద్వార్, అలహాబాద్, బెనారస్ వంటి పుణ్యస్థలాల్లో పవిత్ర జలాల ప్రవాహానికి గంగానది శ్రీకారం చుట్టినట్లు భావిస్తారు. గంగలో ఒక్క క్షణం మునగగానే శాంతి, ఉపసమనాలు చేకూరతాయని భక్తుల విశ్వాసం. నిరంతరం నదీ జలాలు ఉధృతంగా ప్రవహించడం వల్ల కాలుష్యాలు గంగలో ఉండవంటారు. గంగాజలాలను ఎంత కాలం కావాల్సివస్తే, అంతకాలం ఇళ్లల్లో నిల్వ ఉంచుకోవచ్చు. వాటి అడుక్కి ఏ రకమైన మలిన పదార్థాలు




చేరుకోవు. ఇది నిజం కూడా. ఈ పవిత్ర జలం దానికదే మలినగుణాలను పోగొట్టుకుని పరిశుద్ధమయ్యే అసాధారణ లక్షణం కలిగి ఉందని పరిశోధనలు రుజువు చేస్తున్నాయి. ముఖ్యంగా కలరా క్రిములు, ఇతర బ్యాక్టీరియాలు నశింప చేయగల జీవాణువులు నీటిలో ఉన్నాయని పరిశోధనలో తేలింది.

పవిత్ర గంగాజలంతో నాలుక తడిస్తే చాలన్నది హిందువుల విశ్వాసం. మరణ శయ్యపై ఉన్న వ్యక్తి గొంతులో కొద్ది చుక్కలు నీరు పోసినా, ఆ నీరు నాలుక మీద పడి అతని పాపాలు అన్నీ తొలగిపోయి స్వర్గానికి చేరుకుంటారని నమ్ముతారు. మరణించిన వారి అస్థికలను గంగా నదిలో నిమజ్జనం చేస్తుండటం ఒక అలవాటు. గంగలో పడిన అస్తికలు శిలా రూపాన్ని పొంది, ఎన్ని సంవత్సరాలుంటాయో, అన్ని సంవత్సరాల పాటు వారి పితృదేవతలు సర్వసుఖాన్ని అనుభవిస్తారు. సాధారణంగా గంగలో పడిన అస్తికలు ఆరు నెలలలో శిలారూపాన్ని పొందుతాయని శాస్త్రవచనం.

కాశీనగరంలో చాలామంది వృద్ధులు నివాసముండి అక్కడే తమ తనువును చాలిస్తారు. విశ్వనాథ ఆలయమును దగ్గరనే ఉన్న మణికర్ణిక ఘాట్‌లో రోజు వందలసంఖ్యలో మృతుల దహన సంస్కారములు జరుగుతూ ఉంటాయి. ఇది ఒక విశేషం. కాశీలో ప్రవేశంతోనే మనిషి చేసిన పాపాల నుంచి విముక్తులౌవుతారు. కాశీలో కొన్నాళ్లు ఉండి వేరే ప్రదేశానికి వెళ్లి అక్కడ మరణించిన ఆ మనిషికి కాశీ పుణ్య దర్శన ఫలాలు మిగిలి అవి మరణ సమయంలో సహాయపడతాయి.

గంగానది ఒడ్డున 64 స్నాన ఘట్టాలు ఉన్నాయి. మర పడవలలో ఈ ఘట్టాలన్నీ అనగా



అసీఘాట్ నుండి ఆదికేశవ-ఘట్టం వరకు యాత్రికులు వెళ్ళి తిరిగి వస్తూంటారు. పొద్దు-న్నే నాలుగున్నరకు ఘట్టాలకు చేరుకుంటే అందమైన సూ-ర్యోదయాన్ని చూసి తరించవ-చ్చు. సూర్యాస్తసమయంలో ఆ సూర్యుని దర్శించడానికి వచ్చే భక్తులు విదేశీయులతో నిండి ఉండే ఘాట్ అసీఘాట్. ఇచ్చట సూర్యోదయ సూర్యాస్తమయా-లు అత్యద్భుతం. యాత్రికులు కనీసం ఒక్కసారైనా వీక్షించవ-లసిన దృశ్యం. గంగలో స్నానం చేసిన భక్తులు గంగాజలాన్ని తీసుకొచ్చి విశ్వనాథుడికి భక్తితో అభిషేకం చేస్తారు.

యాత్రికులు ముఖ్యంగా అసీఘాట్, దశాశ్వమేధఘా-ట్, వరుణఘాట్, పంచగం-గఘాట్, మణికర్ణికఘాట్‌లో స్నానములు ఆచరించి, పిండ-ప్రదానాలు ఆచరిస్తారు. శ్రీమ-హావిష్ణువు వారి చెవిపోగు పడిన చోటు మణికర్ణిక ఘాట్. ఇచ్చట గంగానది కాకుండా ఒక గుండం కూడా ఉంటుంది. ముందుగా ఆ గుండంలో స్నానం చేసిన తర్వాత గంగా నదిలో చేస్తారు. మధ్యా-హ్నం 12 గంటల సమయంలో ఆ మణికర్ణికఘాట్‌లో స్నానం చేయడం అత్యంత ఫలదాయ-కమని అంటారు. ఈ ఘాట్‌లో తెలుగు భక్తులు ఎక్కువగా కని-పిస్తారు.

విశ్వనాథ ఆలయ విశేషాలు:

ఇక్కడ జ్యోతిర్లింగ గర్భగు-డి ఈశాన్య భాగంలో ఉంది. ఈ ఆలయ శిఖరం 51 అడుగుల ఎత్తు గలిగి, 825 కిలోల బంగారు రేకులతో నిర్మించబడిరది. విశ్వ-నాథలింగాన్ని భక్తులు స్వయంగా స్పృశించి అభిషేకించవచ్చు. ఆలయ ప్రాకారంలో కొన్ని వందల శివలింగాలు పెద్దవి, చిన్నవి దర్శించవచ్చు. గర్భగుడి వెనక భాగంలో ఉన్న బావిలో విశ్వేశ్వ-రుని అసలు శివలింగం ఉందని కొందరంటారు. ఆ నూతి నుండి పురోహితుల జలం తీసి భక్తు-లకు తీర్థంగా ఇస్తారు. ఆ నూతి ప్రక్కన ప్రాకారం గోడకి ఆనుకుని ప్రాచీన విశ్వేశ్వరాలయంపై కట్టిన మసీదు చూడవచ్చును. ఇచ్చట శాంతిభద్రతలను నెలకొనేలాగున సెక్యూరిటీ సిబ్బంది పహర కా-స్తుంటారు. ఈ ఆలయంలో స్వా-మివార్కి ఉదయం 4గం॥ నుండి రాత్రి 11గం॥ వరకు దర్శనం ఉంటుంది. నిర్ణీత సమయాల్లో-నే భక్తులు లింగాన్ని స్పృశించే అవకాశం లభిస్తుంది. డిసెంబర్ 2021వ సంవత్సరంలో యూపీ ప్రభుత్వం బృహత్తర ప్రణాళిక-

ను చేపట్టి విశ్వేశ్వర ఆలయానికి నూతన శోభను తీసుకువచ్చారు. మణికర్ణిక స్నాన ఘట్టంలో స్నానమాచరించి నేరుగా ఆలయాన్ని ప్రవేశించి స్వామివారి దర్శనం చేసుకోవచ్చు. పరమశివుడు విశ్వేశ్వరుని పేర జ్యోతిర్లింగ రూపుడై దర్శనమిస్తాడు.

కాశీ యాత్రకులు ఆలయానికి ఏర్పాటుచేసిన ఏడు ప్రవేశ ద్వారాలు గుండా ఆలయ దర్శనం చేసుకోవచ్చును. చాలా ఉపాలయాలు కానవస్తాయి.

దర్శనీయ ఆలయాలు:

1. కాలభైరవాలయం: ఈ క్షేత్రానికి కాలభైరవుడు క్షేత్రపాలకుడు. ప్రప్రథమంగా కాశీకి వచ్చిన యాత్రికులు కాలభైరవుని దర్శించుకున్న పిదపనే విశ్వేశ్వర జ్యోతిర్లింగాన్ని దర్శించుకోవడం ఒక ఆనవాయితీగా వస్తుంది.

2. కాశీ అన్నపూర్ణేశ్వరి ఆలయం: ప్రధాన ఆలయమైన విశ్వనాథ ఆలయానికి ఎదురుగా మాతా అన్నపూర్ణేశ్వరి ఆలయం ఉన్నది. అమ్మవారి చేతిలో గరిటతో, పాత్రతో దర్శనమిస్తుంది. అడగకపోయినా పెడుతుంది ఆ తల్లి. ఆలయంలో ఉన్న భోజనశాలలో యాత్రికుల అందరికి భోజన సౌకర్యాలు ఉన్నవి. అమ్మవారి స్వయంగా బంగారు గరిట చేత్తో పట్టుకుని వడ్డిస్తుందని భక్తుల విశ్వాసం. ప్రతి దీపావళి పండుగకు బంగారు అన్నపూర్ణాదేవి దర్శనం ఉంటుంది. ఈ ఆలయంలో ప్రతిభక్తునికి కొద్దిపాటి బియ్యాన్ని అమ్మ ప్రసాదంగా ఇస్తారు. మాత అన్నపూర్ణ గర్భగుడికి ముందర మహిళలు కుంకుమ పూజలు జరిపి అమ్మ కృపకు పాత్రులవుతారు.



3. కాశీ విశాలాక్షి శక్తిపీఠం: ఇక్కడ అమ్మవారి విశాలాక్షి అమ్మవారు. అష్టాదశ శక్తి పీఠాల్లో ఒక పీఠం. సతీదేవి కన్ను ఇక్కడ పడిరదని కొందరు చెబుతుంటే, మరికొందరు ఎడమ చెయ్యి పడిరదని అంటారు. ఇక్కడ విగ్రహానికి వెనుక మరొక విగ్రహం ఉంటుంది. ఇచ్చట గల శ్రీచక్రానికి భక్తులు స్వయంగా కుంకుమార్చన చేసుకోవచ్చును.

4. కాశీ యాత్రకులు ప్రతిరోజు సాయంత్రం 7గం॥లకు దశాశ్వమేధ ఘాట్ లో జరిగే గంగాహారతి అద్భుతంగా ఉంటుంది. గంగా హారతిలో పాల్గొనడం పూర్వజన్మ సుకృతం. వేలాది మంది స్నాన ఘట్టాల మెట్లపై కూర్చుని మరియు గంగ మీద ఉన్న పడవలలో కూర్చుని హారతి కార్యక్రమాన్ని తిలకించవచ్చును. స్త్రీలు తమ మాంగల్య సౌభాగ్యం కలకాలం నిలిచేందుకు గంగామాతకు దీపాలను అర్పించుకుంటారు.

5. ఇతర ఆలయాలు: దుర్గ గుడి, మంగళ గౌరీ ఆలయం,

చేసట్టి దేవి ఆలయం, కామాక్షి దేవి కోవెల, మహిషాసుర మర్దిని గుడి, బాబాకినారం గుడి, తైలాంగి స్వామి ఆలయం, నేపాలి గుడి, తులసి మానస మందిరం, సంకట మోచన గుడి, భారతమాత ఆలయం, మహా మృత్యుంజయ మందిరం, బాటుకీ భైరవ్ మందిరం, బృహస్పతి ఆలయం, కేదారేశ్వర ఆలయం, బడే హనుమాన్‌జీ మందిరం, బైద్యనాథ్ గుడి, సారంగ్‌నాథ్ గుడి ఇంకా బౌద్ధారామం, జైనారామాలు, ఆశ్రమాలు వగైరా.........

ఈ కాశీ క్షేత్రానికి దూరంలో కొన్ని దర్శనీయ స్థలాలు ఉన్నవి.

1. సారనాథ్ (8కిమీ) బౌద్ధ క్షేత్రం. బుద్ధుడు బోధ్‌గయలో జ్ఞానం పొందిన తర్వాత సారనాథ్‌కు వచ్చి తన సిద్ధాంతాలను మొట్టమొదటిగా ఇచ్చట తన ఐదుగురు శిష్యులకు బోధించాడు. చూడదగిన ప్రదేశం.

2. వ్యాసకాశీ: కాశీకి సుమారు 18కి.మీ దూరంలో వ్యాస కాశీ ఉంది. కాశీ విశ్వేశ్వరునిచే శపింపబడిన వ్యాసుడు ఇచ్చటకు వచ్చి నివసించడం వల్ల ఈ ప్రదేశానికి వ్యాస కాశీ అని పేరు వచ్చింది. ఇచ్చట రాంనగర్ రాజభవనం ఉంది. ఈ భవనంలో 19వ శతాబ్దానికి చెందిన ఆయుధాలు, వాహనాలు, గడియారాలు ఉంటాయి. రాజ భవనం వెనుక వ్యాస మందిరం ఉంది.

3.బెనారస్ హిందూ యూనివర్సిటీ: 11 కి.మీ దూరంలో ఉన్న ఈ విశ్వవిద్యాలయాన్ని పండిట్



మదన మోహనమాలవ్య, శ్రీమతి అనిబిసెంట్ స్థాపించారు. ఈ విశ్వవిద్యాలయంలో బిర్లా కుటుంబం వారిచే నిర్మింపబడిన అద్భుతమైన విశ్వనాధ మందిరం ఉంది. యాత్రికులు ఈ మందిరాన్ని చూడడానికి వస్తారు.

ధనూరాశి వారి పూజా లింగం: విశ్వేశ్వర లింగం ధనూరాశి వారి పూజా లింగం. ఈ రాశి వారికి గురుడు అధిపతి. "సానందవనే వసంతం, ఆనందకందం, హత పాప బృందం వారణాసీ నాథ మనాథనాథం శ్రీ విశ్వనాథం శరణం ప్రపద్యే॥" అనే శ్లోకాన్ని పారాయణం చేయడం. కాశీ క్షేత్ర దర్శనం. గురువారం రోజున శనగల దానం ద్వారా శని, గురు గ్రహ దోషాలు నుండి విముక్తి పొందవచ్చు.

కాశీ క్షేత్రాన్ని ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రముల నుండి అనేక రైళ్లు నడుస్తున్నవి. హైదరాబాదు నుంచి, విజయవాడ నుంచి, విశాఖపట్నం నుండి వారణాసికి రైల్లో చేరవచ్చును. హైదరాబాదు నుంచి ప్రతి రోజు విమాన సౌకర్యం ఉంది. కాశీలో అనేక ఆశ్రమాలు, సత్రాలు, హోటళ్ళు ఉన్నవి. వసతికి ఎటువంటి ఇబ్బంది లేదు. అనేక చోట్ల ఉచిత అన్నదాన సౌకర్యము లభించుచున్నది.

'కాశీ' నగరం పరమేశ్వరుని శాశ్వత నివాస స్థలం. భూకైలాసం. అట్టి క్షేత్రాన్ని వర్ణించడం ఎవరి తరము కాదు. ఆ పావన క్షేత్రాన్ని దర్శించినప్పుడు మాత్రమే ఆ అనుభూతిని సొంతం చేసుకోగలం. ప్రతి హిందువు జీవితంలో ఒక్కసారైనా చూడాలని పరితపించే పుణ్యక్షేత్రం కాశీ. కాశీని దర్శిస్తే ఇక ఏ ఇతర క్షేత్రాలకు, తీర్థయాత్రలకు వెళ్లవలసిన అవసరం లేదంటారు. మహా అద్భుతమైన క్షేత్ర రాజమైన 'కాశీని' దర్శించే భాగ్యం ప్రతి ఒక్కరికి కలగాలని ఆ పరమేశ్వరుని ప్రార్థిస్తూ స్వస్తి.

ఓం నమశ్శివాయ

# తల్లి బిడ్డ

బివిడి ప్రసాద రావు

మూడు తరాలను ఎరిగిన ఓ ఇల్లు అది. ప్రస్తుతం నాలుగో తరంకి చెందిన యాభై ఏళ్ల వయస్సులో ఉన్న అమల ఉంటున్న ఇల్లు అది.

అమల ఓ వితంతువు. తను స్థితిస్థాపకతకు నిదర్శనం. లెక్కలేనన్ని అనుభవ పాఠాలు ఆమె సొత్తులు. కుట్టు మిషన్.. సున్నితమైన హస్తకళ ఆమె సొంతాలు.

అమల కొడుకు అమర్. అమర్ ఇరవై ఆరేళ్ల సాఫ్ట్‌వేర్ ఇంజనీర్. నిరంతర అంతర్ముఖుడు.

ఒక స్ఫుటమైన ఉదయంన.. అమల తన కష్టమర్ కోసం ఓ గౌనును కుడుతోంది. కత్తిరింపబడ్డ బంగారు ఛాయ గుడ్డ ముక్కలు ఆమె కుట్టుతో వన్నెలీనుతూ చక్కని ఆకారం సంతరించు కుంటోంది.

అప్పుడే నిద్ర లేచి.. అక్కడికి వచ్చిన అమర్.. "గుడ్ మోర్నింగ్ అమ్మ" అన్నాడు చక్కగా నవ్వుతూ.

"గుడ్ మోర్నింగ్ కన్నా." పని నుండి తలెత్తి కొడుకును చూసింది అమల.

ఆ వెంబడే.. "ఇబ్బందిగా కనిపిస్తున్నావు. అంతా బాగానే ఉందా." కాస్త ఆందోళనగా అడిగింది. తల్లులు అంతే. తమ బిడ్డల చెంగు చెంగులనే కోరుకుంటారు సదా.

"ఈ మధ్య పని ఎక్కువగా ఉంది. చేపట్టిన ప్రాజెక్ట్ అయ్యే వరకు అనీజీ తప్పదు. కానీ భయమేస్తోంది. సకాలంన పూర్తి చేయగలనా అని." చెప్పాడు అమర్. అప్పటికే తల్లి ఎదురుగా స్టూల్ మీద కూర్చున్నాడు దిగులుగా.

అమల లేచింది. అమర్ చెంత కిందనే కూర్చుండి పోయింది. అతడి ఎడమ కాలి పిక్కను చేత్తో రాస్తూ.. "నువ్వు సైకిల్ తొక్కడం నేర్చుకుంటున్న తొలి రోజుల్లో దెబ్బ తగిలి ఈ కణిత పడింది." అంది.

అమర్ అవునన్నట్టు తలాడించాడు.

"నువ్వు సైకిల్ తొక్కనని మొండికేసావు. కానీ నా మాటలతో నువ్వు ప్రయత్నించావు. తర్వాత రివ్వున సైకిల్ తొక్కావు. నన్ను వెనుక కూర్చుండ పెట్టుకొని చాలా మార్లు తిప్పావు." అమల గుర్తు చేస్తున్నట్టు చెప్పింది.

అమర్ నవ్వాడు. "ఇప్పుడెందుకవి." అన్నాడు.

"నువ్వు తొలుత వెనుకంజ వేసినా.. ఆ తర్వాత పుంజుకుంటావు. నీ గురించి నాకు తెలుసుగా. నువ్వు నీ ప్రాజెక్ట్ పనిని సులభంగా చేసేయగలవు. నువ్వు ఎల్లప్పుడూ సమర్థుడువే.." చెప్పుతోంది అమల.

అడ్డై.. "ఇదంతటికీ నీ మోటివేషనే సిసలైన కారణం అమ్మా." చెప్పుతాడు అమర్.

"పోరా కన్నా." లేచి నిల్చుంటోంది అమల.

ఆ వెంబడే.. ఆమె నడుము చుట్టూ చేతులు చుట్టాడు అమర్.

కొడుకు జుట్టులోకి తన రెండు చేతుల వేళ్లను దూర్చి నిమురుతోంది అమల. తల్లి ఆత్మీయత అమర్ కు మరో మారు తెలుస్తోంది.

వారాలు గడుస్తున్నాయి. ప్రాజెక్ట్ పనుల మూలంగా తరచూ ఆలస్యంగా ఇంటికి తిరిగి వస్తున్నాడు అమర్. అతని అలుపు చూస్తున్న అమల.. మరింతగా తన చేతి స్పర్శని అమర్ కు అందించడంలో రవ్వంత అలసత్వం చూపలేదు. వేళకి తగు భోజనాలు దగ్గరుండి అందించేది. సందర్భానుసారం తన మద్దతు గమ్మత్తుగా తెలిపేది. అలా 'ఆడుతూ పాడుతూ పని చేస్తుంటే..' అన్న చందంన అమర్ ప్రాజెక్ట్ అరమరికలు లేకుండా ముగిసిపోయింది.

ప్రాజెక్ట్ ఫలవంతం కావడంతో.. టీమ్ లీడర్ ఐన అమర్ కి ప్రత్యేకంగా.. అలానే.. అతని బృందానికి.. ప్రతిష్ఠాత్మకమైన సదస్సుకు ఆహ్వానాలు అందాయి.


ఆ కబురులే అమలకి చెప్పి.. "ఇవన్నీ నీ చలువే అమ్మా." అన్నాడు. తల్లిని ఆలింగనం చేసుకున్నాడు.

అమల పులకించి పోలేదు.. పులకరించి పోలేదు. కానీ కన్నీళ్లు కార్చింది. అవి ఆనందబాష్పాలంటే అతిశయోక్తి కాదుగా. ఎంచేతంటే అమల ఓ తల్లి. అమర్ ఆమె బిడ్డ.

ప్రతి తల్లి అనురాగం అనంతం.. ప్రతి బిడ్డకు అది సౌభాగ్యం.. ఇది కాదనగలమా?

***

# కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వరుడు



ఈ కొండ మీద ఆది వరాహస్వామి వారి దేవాలయం కూడా ఉంది. అసలు ఈ కొండ వరాహస్వామి వారు తన భార్య భూదేవి తో కలిసి నివసించుటకు ఏర్పాటు చేసుకున్నారు . అయితే వేంకటేశ్వర స్వామి వారుఈ కొండ కు వచ్చి ఈ కొండ మీద తాను ఉండాలను కుంటున్నా అని వరాహస్వామి తో అన్నారుట. అందులకు వరాహస్వామి ఏమ మాట్లాడ లేదుట. దాంతో వేంకటేశ్వర స్వామి తన కన్నా ముందు గా ఆరాధనా ది క్రియలు మీకు జరగుతాయి. అంతేకాదు నాకన్నా ముందుగా మిమ్ములను(వరాహ నారసింహ స్వామి వారిని) దర్శించిన తరువాతే నన్ను దర్శించాలని అప్పుడే నాభక్తులకు వారు కోరుకున్న కోరికలు సంపూర్ణంగా సిద్ధిస్తాయని ఆస్వామి కి మాట ఇచ్చి వారి కొండ పై మకాం పెట్టడం జరిగింది.అసలు వరాహ స్వామి ఆ కొండను ఎలా ఏర్పాటు చేసారో తెలుసు కుందాం..

ఒక సారి భూమిపై నున్న సకల జీవరాశి కి భయంకర ప్ర ళయం ఏర్పడిన కారణంగా సముద్రాలు పొంగుతున్నాయి . దాంతో భూమి సముద్రంలో కరిగి పోతుందన్న భయం భూమి కి ఏర్పడిన కారణంగా తన సంతాన మైన సమస్త జీవరాశి ఏమై పోతుందో నన్న భయంతో శ్రీ మన్నారాయణుని భూ దేవి ప్రార్థించగా భూమి నీటిలో మునిగి కరిగి పోకుండా పెద్ద వరాహ స్వరూపం తో సముద్ర నీటి నుండి భూమిని రక్షించి తన కోరలు పైకి భూమిని తీసుకుని మట్టి నీటి లో కరిగి పోకుండా. తన శరీరంపైగల రోమములకు మట్టి పట్టి ఉండాలనే వరాహ స్వరూపం ధరించాడని పిస్తుంది.ఇదే సమయం లో హిరణ్యాక్షుడు వరుణునితో నాతో యుద్ధం చేయగలవా అని ప్రశ్నిస్తే ఆయన రెండు చేతులు జోడించి నమస్కారిస్తూ నీతో యుద్ధం చేయగల శక్తి ఒక్క శ్రీ మన్నారాయణునకే ఉంది. నా దృష్టిలో మిగిలిన వారు నీతో యుద్ధం చేయడానికి తగిన వారు కారు. అనగానే గర్వంతో నవ్వు కుంటూ మీసాలు మెలి వేస్తూ నారాయణుని వెతుక్కుంటూ సముద్రం లో పెద్ద వరాహస్వామి స్వరూపం చూసి అతడే శ్రీ మన్నారాయణుడు గా గుర్తించి ఆయన చెంతకు చేరాలని ప్రయత్నిస్తుంటే భూ దేవిని తన కోరలపై ఉంచుకొని రక్షిస్తున్న స్వామి చెంతకు వచ్చి యుద్ధానికి రమ్మనమని హిరణ్యాక్షుడు ఆహ్వానించగా స్వామి భూమిని సముద్ర నీటి పై తేలేవిధంగా ఏర్పాటు చేసి హిరణ్యాక్షుని చక్రాయుధంతో సంహరించాడు. భూదేవి వరాహ నరసింహస్వామి వార్కి నమస్కరిస్తూ నా భయం తొలగే విధంగా కొంత కాలం నాతో ఉండమని ప్రార్థించగా,సరేనని స్వామి అంగీకరించి "గరుడుఖని" పిలిచి వైకుంఠం నుండి ఒక పర్వతాన్ని రప్పించుకుని ఆకొండపైన భూదేవి తో వరాహ స్వామి నివాసం ఏర్పరుచు కున్నారు. ఈకారణంగా ఈ క్షేత్రాన్ని "ఆది వరాహ క్షేత్రం "గా పిలిచారు.వీరు నివశించే కొండ ను వైకుంఠం నుండి గరుడు డు తెచ్చాడు గాన "గరుఢాద్రి" అన్నారు.

(ఇంకా ఉంది)

# తెలుగు సాహిత్య చరిత్ర



తుమ్మూరి రాంమోహనరావు

శ్రీనాథయుగం

తాళ్లపాక అన్నమాచార్యులు :

ఈ యుగం శ్రీనాథయుగంగా పేర్కొన బడినా శ్రీనాథునికంటే ముందే పదకవితాపితామహుడుగా పేరు పొందిన వాగ్గేయకారుడు తాళ్లపాక అన్నమాచార్యుడు తన భక్తికీర్తనలతో తెలుగు సాహిత్యంలో ఒక సుస్థిర స్థానంసంపాదించుకున్న భక్తకవి. తిరమలలోని వేంకటేశ్వరునిపై 32000 కీర్తనలను రాసిన అన్నమయ్య తరవాత వచ్చిన త్యాగయ్య, రామదాసు, క్షేత్రయ్య వంటి పదకర్తలకు మార్గదర్శకుడు. దేశ విదేశాల్లోని శాస్త్రీయ సంగీత కచ్చేరీలలో అన్నమయ్య కీర్తనలు గాయనా గాయకులుఆలపించడం ఇప్పటికీ కొనసాగుతున్నది.

కొన్ని ప్రసిద్ధ కీర్తనలు

అదివో అల్లదివో శ్రీ హరి వాసము

పదివేల శేషుల పడగల మయము

అదె వేంకటాచల మఖిలోన్నతము

అదివో బ్రహ్మాదుల కపురూపము |

అదివో నిత్యనివాస మఖిల మునులకు

అదె చూడు డదె మొక్కు డానందమయము

చెంగట నదివో శేషాచలమూ

నింగి నున్న దేవతల నిజవాసము |

ముంగిట నల్లదివో మూలనున్న ధనము

బంగారు శిఖరాల బహు బ్రహ్మమయము

కైవల్య పదము వేంకట నగ మదివో

శ్రీ వేంకటపతికి సిరులైనది |

భావింప సకల సంపద రూపమదివో

పావనముల కెల్ల పావన మయమూ

2

తందనాన అహి, తందనాన పురె

తందనాన భళా, తందనాన

బ్రహ్మ మొకటే, పర

బ్రహ్మ మొకటే, పర

బ్రహ్మ మొకటే, పర

బ్రహ్మ మొకటే

కందువగు హీనాధికము లిందు లేవు

అందరికి శ్రీహరే అంతరాత్మ |

ఇందులో జంతుకుల మంతా ఒకటే

అందరికీ శ్రీహరే అంతరాత్మ

నిండార రాజు నిద్రించు నిద్రయునొకటే

అండనే బంటు నిద్ర - అదియు నొకటే |

మెండైన బ్రాహ్మణుడు మెట్టు భూమియొకటే

చండాలుడుండేటి సరిభూమి యొకటే

అనుగు దేవతలకును అల కామ సుఖ మొకటే

ఘన కీట పశువులకు కామ సుఖ మొకటే |

దిన మహోరాత్రములు - తెగి ధనాఢ్యున కొకటే

వొనర నిరుపేదకును ఒక్కటే అవియు

కొరలి శిష్టాన్నములు తును నాక లొకటే

తిరుగు దుష్టాన్నములు తిను నాక లొకటే |

పరగ దుర్గంధములపై వాయు వొకటే

వరస పరిమళముపై వాయు వొకటే

కడగి ఏనుగు మీద కాయు ఎండొకటే

పుడమి శునకము మీద బొలయు నెండొకటే |

కడు పుణ్యులను - పాప కర్ములను సరి గావ

జడియు శ్రీ వేంకటేశ్వరు నామ మొకటే

3

కొండలలో నెలకొన్న కోనేటి రాయడు వాడు
కొండలంత వరములు గుప్పెడు వాడు

కుమ్మర దాసుడైన కురువరతి నంబి
ఇమ్మన్న వరములెల్ల ఇచ్చినవాడు |
దొమ్ములు సేసిన యట్టి తొండమాన్ చక్కురవర్తి
రమ్మన్న చోటికి వచ్చి నమ్మిన వాడు

అచ్చపు వేడుకతోడ ననంతాళ్వారుకి
ముచ్చిలి వెట్టికి మన్ను మోసినవాడు |
మచ్చిక దొలక తిరునంబి తోడుత
నిచ్చ నిచ్చ మాటలాడి నొచ్చినవాడు

కంచిలోన నుండు దిరుకచ్చినంబి మీద గరు-
ణించి తన యెడకు రప్పించిన వాడు |
యెంచి ఎక్కుడైన వేంకటేశుడు మనలకు
మంచివాడై కరుణ బాలించిన వాడు

జో అచ్యుతానంద జోజో ముకుందా
రావె పరమానంద రామ గోవిందా

అంగజుని గన్న మా యన్న యిటు రారా
బంగారు గిన్నెలో పాలు పోసేరా |
దొంగ నీవని సతులు గొంకుచున్నారా
ముంగిట నాడరా మోహనాకార

గోవర్ధనంబెల్ల గొడుగుగా పట్టి
కావరమ్మున నున్న కంసుపడగొట్టి |
నీవు మధురాపురము నేలచేపట్టి
ఠీవితో నేలిన దేవకీపట్టి

నందు నింటను జేరి నయము మీఱంగ
చంద్రవదనలు నీకు సేవ చేయంగ |
నందముగ వారిండ్ల నాడుచుండంగ
మందలకు దొంగ మా ముద్దురంగ

4

## జర్నలిస్టులకు జాతీయ పెన్షన్ విధానం అమలు చేయాలి
## -కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి జర్నలిస్టు సంఘాల విజ్ఞప్తి


మీడియా రంగంలో పనిచేసి పదవీ విరమణ పొందిన జర్నలిస్టులకు జాతీయ పెన్షన్ విధానం అమలు చేయడానికి కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని పలు జర్నలిస్టు సంఘాలు విజ్ఞప్తి చేశాయి. ఈ మేరకు ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్(ఐఎఫ్ డబ్ల్యూజే)జాతీయ కార్యదర్శి పులిపలు-పుల ఆనందం, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, ఉపాధ్యక్షుడు ఎల్గొయి ప్రభాకర్ తదితరులు శనివారం కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డిని కలిసి వినతి పత్రం సమర్పించారు. మీడియా రంగంలో పనిచేసి ఉద్యోగ విరమణ చేసిన పాత్రికేయులకు వృద్ధా-ప్యంలో ఎటువంటి సదుపాయాలు లేక ఇబ్బందులు పడుతున్నారని, ఇలాంటి జర్నలిస్టుల కోసం పెన్షన్ స్కీం అమలు చేస్తామని గతంలో కేంద్ర సమాచార, ప్రసారాల శాఖ మంత్రి స్వర్గీయ సుష్మాస్వరాజ్ హామీ ఇచ్చారని వారు గుర్తు చేశారు. జర్నలిస్టులకు ఒకే విధమైన జాతీయ పెన్షన్ స్కీం అమలు చేయాలన్న డిమాండ్ దేశవ్యాప్తంగా జర్నలిస్టు సంఘాల నుంచి వస్తున్నదని అన్నారు. అదే విధంగా కేంద్ర ప్రభుత్వ పరిధిలో పెండింగ్ లో ఉన్న జర్నలిస్టుల రైల్వే పాస్ లు, ప్రత్యేక రక్షణ చట్టం, జాతీయ మీడియా కమీషన్ ఏర్పాటు వంటి పలు సమస్యలను వారు ప్రస్తావిస్తూ, ఈ సమస్యలను వెంటనే పరిష్కరించాలని మంత్రిని కోరారు. అదే విధంగా హౌసింగ్ సొసైటీల ప్రభుత్వ స్థలాలు ఇవ్వొద్దని ఇటీవల సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చిన విషయాన్ని వారు గర్తుచేస్తూ, కోర్టు తీర్పు వల్ల జర్నలిస్టులకు అన్యాయం జరుగుతుందని అన్నారు. జర్న-లిస్టులను ఇతర ఉన్నత వర్గాలతో పోలుస్తూ సుప్రీం కోర్టు తీర్పు ఇవ్వడం బాధాకరమని, దీనిపై కేంద్ర ప్ర-భుత్వం స్పందించి కోర్టు తీర్పు నిబంధన నుంచి జర్నలిస్టులకు మినహాయింపు లభించే విధంగా చర్యలు తీసుకుని  జర్నలిస్ట్స్ హౌసింగ్ సొసైటీలకు న్యాయం జరిగేలా చూడాలని వారు కోరారు. మంత్రి కిషన్ రెడ్డి స్పందిస్తూ, జర్నలిస్టులకు పెన్షన్ స్కీం అమలు చేసే అంశాన్ని కేంద్ర సమాచార ప్రసారాల మంత్రితో చర్చించి పెన్షన్ స్కీం అమలుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అదే విధంగా హౌసింగ్ సొసైటీలపై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు అంశం న్యాయ శాఖ పరిధిలో ఉన్నందున, దీనిపై కేంద్ర న్యాయశాఖ మంత్రితో మాట్లాడతానని మంత్రి కిషన్ రెడ్డి చెప్పారు.

---

మన పత్రికలో ధారావాహికంగా ఎన్నో పద్య కవితలు వ్రాసిన శ్రీమతి తీగవరపు జానకీదేవి ది20-12-2024 న పరమ-పదించారని తెలుపుటకు చింతిస్తున్నా-ము. భగవంతుడు ఆమె ఆత్మకు శాంతి చేకూర్చాలని 'చైతన్యం సంకల్పబలం' కోరుకుంటోంది.



# గళ్ళ నుడికట్టు



## ఆధారాలు - అడ్డం

1) శ్రీకాళహస్తీశ్వరమహాత్మ్యం రాసిందెవరో తెలుసా?
4) నా ఆస్తిలో నీకు .... కూడా ఇవ్వను!
6) బలరాముడి ఆయుధం
10) రోడ్డుమీదకు వెళితే చాలు, చేతిలో ఇవి కుక్కేస్తుంటారు
11) నీ .. తెగ!
12) కూపస్థ మండూకంలా
15) మెత్తటి గుడ్డ, అక్షరాలు తడబడ్డాయి
18) పంట, అట్నుంచి
19) అన్ని ప్రశ్నలకు ఇవి ఉంటాయా?
21) ఇది కప్పుకుంటే వెచ్చగా ఉంటుంది
22) నుదురు
24) మోసగాడు
25) తొందరపాటు, అట్నుంచి
27) పాఠ్యపుస్తకము 29) ఆనతి
30) అందరికీ తెలిసిందే, అట్నుంచి
31) కొన్ని వింటుంటే, ఔనా .... అనిపిస్తుంది
32) విష్ణుమూర్తిని... శయనుడు అంటారు. అట్నుంచి
33) అన్నీ త్యజించాలనుకునేవాడు
35) ..... న భయం, న లజ్జా
37) చిన్నప్పుడు అందరికీ ఇవి వేస్తారు
39) ఒక తెలుగు సంవత్సరం, అట్నుంచి
40) నగలు ఇందులో పెడతారు, అక్షరాలు తడబడ్డాయి
41) భూమి
44) మొన్న దీనిమీద వ్యోమనౌకని దించారట!
47) పంజరంలో ...
49) కొందరికి మాట్లాడుతున్నప్పుడు వవవస్తుంది
50) చీకటి
51) చిప్ప, అట్నుంచి
53) భయము 54) ఇదే ప్రధానమట
56) గొయ్యి, అట్నుంచి
57) పచ్చని రసాయనం, అట్నుంచి
58) పిల్లల పార్కులో ఇది ఉంటుంది
60) పుటుక్కు .... డుబుక్కు
61) పొడి 63) చిన్న కుర్రాడు
65) చేపలు తినే పిట్ట
67) కొందరు పిల్లలు ఇవిలేని కోతులు
68) కశ్యపుని తల్లి, అట్నుంచి
70) గోడకి అతుక్కుని ఉండేది
71) గజంలో మూడో వంతు
72) శుకుడి తండ్రి
74) ఒక హీరోయిన్
76) ద్రోణుడి బావమరిది
78) వాసన చూసే ఇంద్రియం, అట్నుంచి
79) భయంకరం, అట్నుంచి
80) అత్తమామలు
82) అనుకూలంగా లేకుండుట, అట్నుంచి
83) దేవాలయము
85) పరశురాముడు..... తలనరికి చంపాడట
87) అప్పటికప్పుడు చెప్పే కవిత్వం
88) అడ్డం 72,76 నిలువు 64,70,73, 75,77 వీరందరికీ ఉన్న పోలిక
90) స్నేహం 91) పూర్వము
93) లావు కాదు, అట్నుంచి
94) అభినయము, అట్నుంచి
95) శత్రువులు 96) వేగము

## ఆధారాలు - నిలువు

1) దుమ్ము
2) నడుము, అట్నుంచి
3) సేవలు
4) ఇత్తడికి పట్టేది
5) చీరలకు ప్రసిద్ధి( మహబూబ్‌నగర్ జిల్లా)
6) దొడ్లో పరిపించుకునే రాయి
7) ఇది పెడితే ఎవరైనా నవ్వకుండా ఉండగలరా?, అట్నుంచి
8) వక్క
9) వివాదము
13) హారము, అట్నుంచి
14) ముగింపు
16) రామునిచే హతమైన రాక్షసులు
17) రోబో అంటే
19) మిన్ను, అక్షరాలు తడబడ్డాయి
20) దాడి
23) లేత వయసు గల
25) ఏనుగు నడిపేవాడు, అక్షరాలు తడబడ్డాయి
26) రావద్దు, అట్నుంచి
27) ఎండాకాలం తరవాత
28) పోలీసులు చేసే సాధకము
30) లేకపోతే .. అని చెప్పు
32) ... శాఖ: సంఖ్యా వివరాలు సేకరించే శాఖ
34) ఆకలి బాధ
36) ఇది తిని కోవెల కూసేనా?
38) మదము
39) నిరుపేద
41) కార్తీకమాసంలో ఇది చేసారా?
42) దీనితో మేకు కొట్టొచ్చు
43) పెద్ద కథ
45) గంతులేసే టపాకాయ
46) కట్ట
48) కొంగ, అక్షరాలు తడబడ్డాయి
50) కుజుడు
51) బహుమతి, అట్నుంచి
53) జంతువు పాదము
55) కృష్ణ మార్జాలము
56) క్లేశము, అట్నుంచి
59) బాధ, అట్నుంచి
62) పాము, అట్నుంచి
64) రాముడికి సహాయపడి రావణసోదరుడు, అట్నుంచి
66) శేషము
69) గుచ్చుకున్నప్పుడు వచ్చే ధ్వని
70) ప్రహ్లాదుడి మనవడు
73) జమదగ్ని కొడుకు, అట్నుంచి
74) మూడు రెట్లు
75) ద్రోణుడి కుమారుడు
76) అరుంధతి తక్క సప్తఋషిపత్నులు
77) రాముడి నమ్మినబంటు, అట్నుంచి
79) గాడిద, అట్నుంచి
81) నావికులు, అట్నుంచి
82) వరుసలు
84) మామిడి తొడిమలోని రసం, అట్నుం
86) అవశ్యము
88) అల్పము
89) పడవలు ఆగే స్థలం, అట్నుంచి
92) మెలి

## అక్టోబర్ నెల గళ్ళనుడికట్టు జవాబులు

| | | | | | | | | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 త | లు | 2 పు | లు | ■ | 3 గూ | డు | 4 పు | రా | ణి | ■ | 5 ఇ | 6 ల్లి | 7 క | ట్టి | 8 చూ | డు | ■ | 9 ప |
| ల | ■ | లు | ■ | 10 ఊ | ట | ■ | ల | ■ | ■ | 11 సు | రు | చి | ర | ■ | రు | ■ | 12 ఊ | గు |
| పు | ■ | 13 పృ | 14 నీ | త | ము | ■ | 15 క | 16 ఠి | వే | పా | కు | ■ | ట | ■ | 17 ప | ద | హో | రు |
| 18 లు | సా | ■ | 19 పా | ప | ■ | 20 ఫి | రం | గి | ■ | ఠి | ■ | 21 బొం | కు | ■ | ట్టు | ■ | తీ | ■ |
| ■ | ■ | 22 జు | ■ | దం | ■ | దే | ■ | ■ | ■ | ■ | 23 అ | త | డు | ■ | 24 కు | 25 ఆ | త | ఈ |
| 26 పు | ల్ల | ట్టు | ■ | ■ | 27 వి | లు | 28 కా | డు | ■ | 29 వ | క్క | ■ | ■ | 30 అ | ని | ల | ము | ■ |
| లి | ■ | 31 ప | ము | గ | న్న | ■ | ప | ■ | 32 క | ని | మొ | ళి | ■ | ల | ■ | మం | ■ | 33 మ |
| కా | ■ | ట్టు | ■ | ■ | 34 పా | కు | లా | 35 డు | ■ | 36 త | గు | ■ | 37 ఆ | క | లి | ద | ప్పు | లు |
| ట్ | ■ | 38 కు | 39 లు | 40 కు | లు | ■ | ■ | గ | ■ | ■ | 41 డు | ఎ | వ | ■ | ■ | ■ | ■ | వు |
| ■ | 42 ప | ని | వా | డు | ■ | 43 ము | త్ర | ఆ | ■ | 44 సి | ■ | ■ | 45 లిం | గ | 46 ప | రీ | 47 క్ష | లు |
| ■ | చ్చ | ■ | 48 స | ము | 49 రా | య్ | ■ | ■ | 50 కం | ని | మా | ల | త | ■ | శ్చి | ■ | మా | ■ |
| 51 ఇ | బొ | లా | ■ | ■ | కా | ■ | 52 ద | లై | లా | మా | ■ | ■ | 53 లు | తా | మ | న్న | భి | 54 వి |
| 55 తి | ట్టు | ■ | 56 స | ర | సి | 57 జ | ■ | ■ | 58 పా | కు | 59 డు | ■ | ■ | ■ | ఆ | ■ | 60 క్ష | క |
| ■ | ■ | ■ | త్యా | ■ | 61 బ | ర | క | 62 గా | ■ | ■ | అ | ■ | 63 ఢీ | ప్ | త్రి | జ్ | ■ | ల |
| ■ | 64 వి | ద్యా | ర్థి | ■ | 65 ల్లి | త | ■ | 66 రె | మ్మ | 67 రె | మ్మ | కు | ■ | ■ | కా | ■ | ■ | ము |
| 68 గుం | జ | ■ | ■ | ■ | | ము | ■ | లు | ■ | డీ | ■ | ■ | 69 తి | 70 కో | ■ | 71 ళి | ■ | ■ |
| ■ | య | ■ | 72 ప | 73 కో | 74 డి | ■ | 75 శూ | ■ | 76 మ | మే | క | 77 ము | ■ | 78 కా | దే | దీ | ■ | 79 తూ |
| ■ | 80 వా | 81 యి | దా | ల | వ | రా | ల | 82 య్యా | ■ | డ్ | ■ | ద్య | ■ | కో | ■ | 83 పా | 84 క | ము |
| 85 కం | డ | రా | లు | ■ | కా | ■ | ■ | 86 ఆ | ల్లు | ■ | ■ | 87 మ | లా | లా | ■ | 88 వ | కో | ■ |

# తీగవరపు జానకి
(1938-2024)



# అశ్రునివాళి

- తీగవరపు కుటుంబ సభ్యులు

RNI No. TELTEL/2011/39497 JANUARY 2025 POSTAL NO. HSE/1043/2017-19
Date of Publication:1st January Date of Posting:8th January

# సంక్రాంతి శుభాకాంక్షలు



Published, Edited and Printed by T Shanti at Flat No. 504, Tower A06, Rajiv Sahabhavana Nagole-Bandlaguda, Hyderabad-500068. Phone 9490571297 email: teega51@gmail.com , www.chaitanyam.net, Printed at Planographers, 5-8-300, Chirag Ali Lane, Abids, Hyderabad-500001